Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారం

P.V.Narayana
(S) 0891-2515158
74519 19119

NEELAM & SON'S
Ayurvedic & Homoeo
Dondaparthy, Akkayyapalem Main Road,
Opp. R.K.Vegetable Bazar,
Visakhapatnam-530 016
Email: neelamsons1930@gmail.com

THE ART OF LIVING

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 118 విశాఖపట్నం, 15 ఫిబ్రవరి 2024 గురువారం E-mail : vspnews@gmail.com,పేజీలు : 8 వెల : రూ.2.00

స్వరూపానందేంద్రచే డిజిటల్ పంచాంగం ఆవిష్కరణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): పంచాంగం ముద్రణలో పేరున్న నేమాని కుటుంబం డిజిటల్ పంచాంగాన్ని రూపొందించింది. గడచిన 40 సంవత్సరాల పంచాంగాలను డిజిటలైజ్ చేసి తమ పోర్టల్‌లో ఉంచింది. డిజిటల్ పంచాంగం సేవలను బుధవారం విశాఖ శ్రీ శారదాపీఠంలో పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాముల చేతుల మీదుగా ఆవిష్కరించారు. దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, డిప్యూటీ కమిషనర్ సుజాత, శ్రీశైలం, సింహాచలం ఈఓలు పెద్దిరాజు, శ్రీనివాస మూర్తి సమక్షంలో ఈ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. 1984 సంవత్సరం నుండి తమ కుటుంబం ముద్రించిన

(మిగతా 2లో)

ప్రజల సంక్షేమానికి, ఆరోగ్యానికి పెద్దపీట వేయాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): జిల్లాలోని ప్రజల సంక్షేమానికి, ఆరోగ్యానికి పెద్దపీట వేయాలని, సులభతర రీతిలో సేవలందించాలని అధికారులనుద్దేశించి జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర పేర్కొన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ అన్ని రకాల సేవలను సకాలంలో, మర్యాదపూర్వకంగా అందించాలని ఆదేశించారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకు, ఆనుపత్రులకు వచ్చే సామాన్య ప్రజలను గౌరవస్తూ వారికి సేవలందించాలని ఉద్బాటించారు. ప్రజా పనులకు సంబంధించి నిర్ణీత కాలంలో మంజూరు, ఇతర సాంకేతిక ప్రక్రియలను పూర్తి చేయాలని హితవు పలికారు. స్థానిక జల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆమె అధ్యక్షతన బుధవారం ఉమ్మడి విశాఖపట్టణం జల్లా సర్వసభ్య సమావేశం జరిగింది.

సభ్యులు పలు అంశాలపై ప్రశ్నలు లేవనెత్తారు. గతంలో సభ దృష్టికి తీసుకొచ్చిన అంశాల తాజా

పరిస్థితి ఏంటన్న వివరాలను ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని, కార్యాలయాలకు వచ్చే ప్రజలు, ప్రజాప్రతినిధుల పట్ల సానుకూలంగా స్పందించాలని వినిపించారు. ఈ క్రమంలో ఆయా శాఖల అధికారులు వచ్చి ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు సావధానంగా సమాధానాలిచ్చారు.

ఈ సందర్భంగా జల్లా పరిషత్ ఛైర్మన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ అధికారులు ప్రజలకు నిష్పక్షపాతంగా, సులభతర రీతిలో సకాలంలో సేవలందించాలని సూచించారు. జలజీవన్ మిషన్లో భాగంగా చేపట్టిన పనులు సజావుగా నిర్వహించాలని, సత్ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగ అధికారులను ఆదేశించారు. ఆయా పనులకు సంబంధించిన ప్రగతి వివరాలను గ్రామ పరిధిలోని నోటీసు బోర్డులు ఏర్పాటు చేసి అందు బాటులో ఉంచాలన్నారు. సోలార్ విద్యుత్ మోటార్లు, గృహ నిర్మాణాల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. రైట్ ఎడ్యుకేషన్ ప్రకారం 21 శాతం సీట్లు పేదల పిల్లలకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని, దీనిపై విస్తృత అవగాహన కల్పించాలని

(మిగతా 2లో)

10, 12 తరగతుల విద్యార్థులకు సీబీఎస్ఈ తాజా అలర్ట్

దేశవ్యాప్తంగా ఈ ఏడాది సీబీఎస్ఈ వార్షిక బోర్డు పరీక్షల నిర్వహణకు రంగం సిద్ధమవుతోంది. పది, పన్నెండు తరగతుల విద్యార్థులకు ఇప్పటికే ప్రాక్టికల్ పరీక్షలు పూర్తయ్యాయి. దీంతో ప్రధాన పరీక్షలు నిర్వహించేందుకు బోర్డు సిద్ధమైంది. ఇందులో 10, 12 తరగతులకు సంబంధించిన బోర్డు పరీక్షలు ఫిబ్రవరి 15న ప్రారంభం కానున్నాయి. వీటిలో 12వ తరగతి పరీక్షలు ఫిబ్రవరి 15 నుండి ఏప్రిల్ 2 వరకు జరగనుండగా 10వ తరగతి పరీక్షలు ఫిబ్రవరి 15 నుండి మార్చి 13 వరకు జరుగుతాయి.

ఈ నేపథ్యంలో 10, 12 తరగతుల విద్యార్థులను అప్రమత్తం చేస్తూ సీబీఎస్ఈ బోర్డు ఓ హెచ్చరిక విడుదల చేసింది. ఇందులో కాంపిల్

(మిగతా 2లో)

మరో సారి చెక్ బౌన్స్ కేసులో నిర్మాత బండ్ల గణేష్‌కు జైలు శిక్ష

ప్రముఖ వ్యాపారవేత్త, సినీ నిర్మాత బండ్ల గణేష్‌కు బిగ్ షాక్ తగిలింది. ఓ చెక్‌బౌన్స్ కేసులో ఒంగోలు కోర్టు ఆయనకు సంవత్సరం జైలు శిక్ష విధించింది.

జైలు శిక్షతో పాటు రూ.95 లక్షల జరిమానా కూడా విధించింది. ఈ తీర్పుకి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఇది ఇలా ఉంటే ఆయనకు గతంలో ఎర్రమంజిల్ కోర్టు కూడా ఆరునెలల జైలు శిక్ష విధించింది. టెంపర్ సినిమాకు కథ అందించిన వక్కంతం వంశీ వేసిన కేసులో ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం ఆయనకు జైలు శిక్షతో పాటు రూ.15,86,550ల జరిమానా కూడా విధించింది.

25 లక్షల రూపాయలకు సంబంధించిన చెక్ బౌన్స్ కేసులో బండ్ల గణేష్‌కు కోర్టు ఈ శిక్ష విధించింది. వెంటనే బెయిల్ కోసం దరఖాస్తు

(మిగతా 2లో)

సీఎం జగన్ ఎన్నికల వరాలు "సిద్ధం"



సీఎం జగన్ ఎన్నికల వరాల ప్రకటనకు సిద్ధమయ్యారు. ఇప్పటికే సిద్ధం సభల ద్వారా ఎన్నికల సమరశంఖం పూరించారు. మరో రెండు జాబితాలతో అభ్యర్థుల ఎంపిక ప్రకియ పూర్తి చేయనున్నారు. అటు ప్రతిపక్షాలు పొత్తులతో వస్తున్న వేళ తన సంక్షేమం - సామాజిక న్యాయం తనకు అధికారం నిలబెడతామనే నమ్మకంతో ఉన్నారు. అధికారంలోకి వస్తే అమలు చేసే హామీల ప్రకటన సైన జగన్ తుది కసరత్తు చేస్తున్నారు. ఈ నెల 18న సిద్ధం సభలో ప్రకటించాలని నిర్ణయించారు.

జగన్ వ్యూహాలు

ముఖ్యమంత్రి జగన్ ఈ సారి ఎన్నికలకు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు. ప్రతిపక్షాలు పొత్తులతో వస్తున్న వేళ ఎలాగైనా విజయం సాధించాలనే పట్టుదలతో ఉన్నారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసామని వైసీపీ నేతలు చెబుతున్నారు. నాడు ఇచ్చిన హామీలు దాదాపుగా అన్నింటా మహిళా లబ్ధిదారులే ఉన్నారు.

నాడు పెన్షన్ రూ 2 వేల నుంచి దశల వారీగా రూ 3వేలకు పెంచుతానని జగన్ హామీ ఇచ్చారు. అదే విధంగా కీందటి నెల జనవరి నుంచి రూ 3వేల చొప్పున వైఎస్సార్ పెన్షన్ కానుక అమలు చేస్తున్నారు. అదే విధంగా మహిళలకు, రైతులకు చెప్పిన విధంగా పథకాలు, రైతు భరోసా అమలు చేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించినా బకాయిలు కొంత మేర చెల్లించాల్సి ఉంది. పీటి చెల్లింపు సైన తాజాగా ప్రభుత్వం హామీ ఇచ్చింది.

మేనిఫెస్టో సిద్ధం

ఇప్పటికే టీడీపీ గత మహానాడు సమయంలో సూపర్

(మిగతా 2లో)

4178 కోట్ల రూ.లతో ఏర్పాటయ్యే పరిశ్రమలకు వర్చువల్‌గా శంఖుస్థాపన, ప్రారంభోత్సవం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్తగా పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు వచ్చే టెక్నాలిక పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వం అన్ని రకాలుగా పూర్తి స్థాయిలో సహాయ సహకారాలను అందిస్తుందని రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖామాత్యులు గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేశారు. సుమారు 4వేల 178 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేస్తున్నటిర్ల గ్రూప్,రిలయెన్స్ ఎనర్జీ, హెల్లా ఇన్‌ఫ్రా, వెనుపియస్ ఇండియా లిమిటెడ్, ఏపీజెఐసీ, ఏపీ ఎంఎస్ఎంఈ కార్పొరేషన్‌లకు సంబంధించిన మొత్తం 8 ప్రాజెక్టులను బుధవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయం నుండి ఆయన వర్చువల్‌గా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అలాగే ఎపి ఎంఎస్ఎంఇ ఒన్ పేరిట ఏర్పాటు చేసిన ప్రత్యేక వెబ్ సైట్ ను కూడా మంత్రి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటుకు ముందుకు వచ్చే వారికి ప్రభుత్వం అన్ని విధాలా పూర్తి స్థాయిలో సహాయ సహకారాలను అందిస్తుందని పునరుద్ఘాటించారు. గత మూడేళ్ళుగా దేశంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో ఎపి మొదటి స్థానంలో నిలించిందని అన్నారు. దేశవ్యాప్తంగా 11 పారిశ్రామిక కారిడార్లను ఏర్పాటు చేస్తుండగా ఎపి పరిధిలో విశాఖపట్నం-చెన్నై, చెన్నై-బెంగుళూరు, బెంగుళూరు-హైదరాబాదు పారిశ్రామిక కారిడార్లు ఏర్పాటవుతున్నాయని మంత్రి అమర్నాథ్ పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 974 కిలోమీటర్ల పొడవైన సముద్ర తీరాన్ని కలిగి ఉండని తీర ప్రాంతం పరిశ్రమల ఏర్పాటుకు ఎంతో అనుకూలమని పేర్కొంటూ, ఈ ప్రభుత్వం వచ్చాక సుమారు 20 వేల కోట్ల రూపాయలతో నాలుగు ప్రధాన పోర్టులను నిర్మిస్తుండగా రామాయ పట్టం పోర్టు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందని పరిశ్రమల శాఖ మంత్రి అమర్నాథ్ చెప్పారు. అంతేగాక 10 ఫిషింగ్ హార్బర్లను కూడా ఏర్పాటు చేయడం జరుగుతోందని తెలిపారు. ఈ ప్రభుత్వం స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పర్చేందుకు ఎంఎస్ఎంఇ ప్రోత్సాహకానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని స్పష్టం చేశారు.దీనిలో భాగంగానే గత నాలుగేళ్ళ కాలంలో 2లక్షల 50 ఎంఎస్ఎంఇ యూనిట్లను రాష్ట్రంలో నెలకొల్పడం జరిగిందని అన్నారు. యువతకు స్థానికంగా మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించేందుకు 26 జిల్లాల్లో 50కి పైగా పారిశ్రామిక క్లస్టర్లను ఏర్పాటు చేసేందుకు కృషి జరుగుతోందని వాటికి సంబంధించి ఇప్పటికే డిపిఆర్లు సిద్ధమయ్యాయని మంత్రి అమర్నాథ్ స్పష్టం చేశారు.

అంతకు ముందు రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ మాట్లాడుతూ గ్లోబల్ ఇన్వెస్టుమెంట్ సమ్మిట్‌లో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్న ప్రక్రియలో భాగంగా పరిశ్రమలు వాణిజ్య శాఖ సంబంధించి 4వేల 178 కోట్లతో ఏర్పాటవుతున్న 8 కెంపెనీలను వర్చువల్‌గా శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు జరుపుకుంటున్నామన్నారు. వాటిలో తిరుపతి జిల్లా నాయుడుపేటలో బిర్లా కార్బన్ ఇండియా ప్రవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 1700 కోట్ల రూపాయలతో 250 మందికి ఉపాది కల్పించే కార్బన్ బ్లాక్ మాన్యుఫ్యాక్చరింగ్

(మిగతా 2లో)

ఏపీ రాజధానిపై కేంద్రానిదే నిర్ణయం

ఏపీ రాజధాని వివాదం ఎన్నికల వేళ మరో మలుపు తిరుగుతోంది. గత ఎన్నికల సమయంలో అమరావతే రాజధానిగా ఉంటుందని, ఇక్కడే ఇల్లు కూడా కట్టుకున్నానంటూ చెప్పుకున్న జగన్ గెలిచాక మాత్రం మూడు రాజధానులు తెరపైకి తెచ్చారు. దీంతో అమరావతి రైతుల రాజధాని ఉద్యమం మొదలైంది. దీంతో ఈ ప్రాంతంలో వైసీపీ పరిస్థితి నానాటికీ తీసికట్టుగా మారుతోంది. ఈ నేపథ్యంలో ఇప్పుడు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిని వైసీపీ తెరపైకి తెస్తోంది.

హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా పదేళ్లు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో సైజాగ్ రాజధాని నిర్మాణం పూర్తయ్యే వరకూ దాన్ని కొనసాగించాలని కేంద్రాన్ని కోరబోతున్నట్లు వైసీపీ నేత వైవి సుబ్బారెడ్డి తాజాగా బాంబు పేల్చారు. ఇవాళ దానికి కొనసాగింపుగా రాజధాని విషయం కేంద్రమే నిర్ణయం తీసుకుంటుందంటూ మంత్రి బొత్స సత్యనారాయణ మరో సంచలన వ్యాఖ్య చేశారు. హైదరాబాద్ ఏపీ-తెలంగాణకు ఉమ్మడి రాజధానిగా కొనసాగింపుపై కేంద్రం నిర్ణయం తీసుకుంటుందంటూ బొత్స వ్యాఖ్యానించారు.

విభజన చట్టంలో అంశాలపై మాత్రమే తాము కేంద్రంపై పోరాడతామంటూ విద్యామంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. పదేళ్లు ఉమ్మడి రాజధాని అన్నారని, అది కాస్తా పూర్తయింది కాబట్టి కేంద్రమే దీనిపై నిర్ణయం తీసుకుంటుందన్నారు. వైజాగ్‌లో రాజధాని కడదామంటే అడుగడుగునా అడ్డుకుంటున్నారంటూ బొత్స విపక్షాలపై మండిపడ్డారు.

మరోవైపు హైదరాబాద్ ఉమ్మడి రాజధాని కొనసాగింపు సాధ్యం కాదని బొత్స సత్యనారాయణ క్లారిటీ ఇచ్చేశారు. అలాగే హైదరాబాద్ ఉమ్మడి రాజధాని తమ పార్టీ విధానం కాదని బొత్స తేల్చిచెప్పారు. పదేళ్ల తర్వాత ఉమ్మడి రాజధాని ఎలా సాధ్యమవుతుందని అడిగారు. ఉమ్మడి రాజధాని అవగాహనికి తామెప్పుడైనా వచ్చేశ్లమా అని ప్రశ్నించారు. అనుభవం ఉన్న నేత ఎవరూ ఉమ్మడి రాజధాని వ్యాఖ్యలు చేయరని పేర్కొన్నారు.

ఏయూలో ఫుడ్ టెస్టింగ్ లాబరేటరీ ప్రారంభం

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ తోడ్పాటుతో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఫుడ్ టెస్టింగ్, స్టాండర్డైజేషన్ లాబరేటరీ ప్రారంభమైంది. బుధవారం రాష్ట్ర అగ్రికల్చర్, కోపరేషన్, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి వర్చువల్ విధానంలో ఈ ల్యాబ్‌ను ప్రారంభించారు.

ఉత్తరాంధ్ర జిల్లాలలో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఫుడ్ ప్రాసెసింగ్- ఎక్స్‌పోర్ట్ రంగాలకు ఉపయుక్తంగా నిలవే విదంగా ఈ ల్యాబ్ సేవలు అందిస్తుంది. తొలి దశలో రూ 10 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ సహాయంతో ఏపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ నిధులతో ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఇది ఏర్పాటు అవుతోంది. ఏపి ఫుడ్ సొసైటీ విడుదల చేసిన మెదటి విడత రూ 5 కోట్ల నిధులతో ప్రయోగశాలకు అవసరమైన అధునాతన పరికరాలను కొనుగోలుచేసి ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. రెండో దశలో మరొక రూ 5 కోట్లతో దీనిని మరింత అభివృద్ధి చేస్తారు. మొత్తం రూ 18 కోట్లు అంచనా వ్యయంతో మెగా ప్రాజెక్టుగా దీనిని నిర్వహిస్తామని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తెలిపారు. తాజాగా కొద్దిరోజుల క్రితం మైలాన్ లాబరేటరీ తమ ఏఎస్ఆర్ నిధుల నుంచి రూ 1.8 కోట్లు అందించడానికి సంసిద్ధత తెలిపిందన్నారు. దీనికి జిల్లా కలెక్టర్ అందించిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పనిచేస్తున్న సంస్థలు తమ ఉత్పత్తులను మార్కెట్‌లో విక్రయించడానికి, ఇతర దేశాలకు ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి అవసరమైన టెస్టింగ్, సర్టిఫికేషన్ వ్యవస్థగా ఏయూలో ఏర్పాటైన ఫుడ్ టెస్టింగ్ లాబరేటరీ

(మిగతా 2లో)

(మొదటి పేజీ తరువాయిలు)

స్వరూపానందేంద్రకే డిజిటల్ పంచాంగం ఆవిష్కరణ

పంచాంగాలను ఈ సేవ ద్వారా ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని నేమాని మురళీ శంకర శాస్త్రి, నేమాని రమేష్ కుమార్ శర్మ తెలిపారు. నేమాని ఆస్ట్రాలజ పోర్టల్ ద్వారా ఆయా పంచాంగాలను అనుసరించవచ్చని పేర్కొన్నారు. ఇది పూర్తిగా ఉచితమని తెలిపారు.

ప్రజల సంక్షేమానికి, ఆరోగ్యానికి పెద్దపీట వేయాలి

సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రంథాలయాలకు చెల్లించాల్సిన సెస్ ఛార్జీలను త్వరితగతిన చెల్లించాలని ఆయా శాఖల అధికారులకు జడ్పీ చైర్పర్సన్ సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం గొల్ల బాబూరావు సేవలను గుర్తించి రాజ్యసభకు నామినేట్ చేయటంపై హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుతూ సర్వసభ్య సమావేశం ధన్యవాద తీర్మానం చేసింది. కరతాళ ధ్వనులతో సభ్యులందరూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా పరిషత్ సీఈవో ఎం. పోలినాయుడు, అనకాపల్లి జిల్లా డీఆర్వో దయానిధి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, జడ్పిటీసీ సభ్యులు, ఎంపీపీలు తదితరులు పాల్గొన్నారు.

10, 12 తరగతుల విద్యార్థులకు సీఎస్ఈ తాజా అలర్ట్

పేపర్లు, తప్పుడు సమాచారంతో సోషల్ మీడియాలో సర్కులేట్ అవుతున్న పలు లింక్స్ పై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసింది. పరీక్షలు సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు బోర్డు పేర్కొంది. ఇందుకు విద్యార్థులు కూడా సహకరించాలని కోరింది.

సీబీఎస్ఈ 10, 12 తరగతుల పరీక్షలను దృష్టిలో ఉంచుకుని వివిధ వ్యక్తులు, ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా సర్కులేట్ అవుతున్న పేపర్ లీక్‌లు, నకిలీ నమూనా పేపర్ లింక్‌లకు సంబంధించిన పుకార్లను బోర్డు తన హెచ్చరికల్లో ప్రస్తావించింది. యూట్యూబ్, ఫేస్‌బుక్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో వ్యాప్తి చెందుతున్న పుకార్లపై అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించింది.

కొందరు నమూనా పేపర్‌లకు నకిలీ లింక్‌లను సర్కులేట్ చేస్తున్నారని, వాటి ఆధారంగా ప్రశ్నలు ఉంటాయని నమ్మిస్తున్నారని బోర్డు తెలిపింది. అలాగే ప్రశ్న పత్రాల నకిలీ చిత్రాలు, వీడియోలను కూడా సర్కులేట్ చేస్తున్నారని, వీటిని యాక్సెస్ చేయడానికి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని కూడా తెలిపింది. ఇలాంటి బాధ్యతారహిత కార్యకలాపాలు విద్యార్థులు, ప్రజలలో గందరగోళం, భయాందోళనలను సృష్టిస్తాయని బోర్డు ప్రకటనలో పేర్కొంది. వీటిపై బోర్డు తరపున చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించింది.

మరో సారి చెక్ బౌన్స్ కేసులో నిర్మాత బండ్ల గణేష్ కు జైలు శిక్ష

దేనుకున్న గణేష్ కు చరణలతో కూడిన జెయిల్ ను న్యాయస్థానం ముంజారు చేసింది. బండ్ల గణేష్ మొదట చిన్న చిన్న పాత్రలు చేస్తూ టాలీవుడ్‌లో సినీ కెరీర్‌ను ప్రారంభించాడు. పలు సినిమాల్లో కీలక పాత్రలు చేసాడు. 'అంజనేయులు' సినిమా ద్వారా నిర్మాతగా మారాడు. పరమేశ్వర ఆర్ట్స్ ప్రొడక్షన్ స్థాపించి 'ఇద్దరమ్మాయిలతో', 'గబ్బర్ సింగ్', 'బాద్షా', 'టెంపర్' వంటి చిత్రాలు నిర్మించాడు.

సీఎం జగన్ ఎన్నికల వరాలు "సిద్ధం"

సిక్స్ సీరుతో సంక్షేమ మేనిఫెస్టో ప్రకటించింది. దీనిని ఇప్పుడు ప్రతీ ఇంటి బలంగా ప్రచారం చేయాలని నిర్ణయించింది. జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలే గెలిపిస్తాయనే ధీమాతో ఉండటంతో తాము సంక్షేమంతో ప్రజల్లోకి వెళ్లాలని డిసైడ్ అయింది. ఇక, అమలు చేసే హామీలే ఇస్తాము. హామీ ఇస్తే అమలు చేస్తామనే విధంగా జగన్ వచ్చే ఎన్నికల మేనిఫెస్టో ప్రకటనకు సిద్ధమయ్యారు.

ఈ నెల 18న అనంతపురం జిల్లాలో జరిగే సిద్ధం సభలో తన ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించనున్నారు. అందులో రైతు రుణమాఫీ ప్రకటన చేస్తారని పెద్ద ఎత్తున పార్టీలో ప్రచారం సాగుతోంది. ప్రతిచక్రాలకు అవకాశం లేకుండా హామీల ప్రకటనలు ఉంటాయని చెబుతున్నారు. 2014 ఎన్నికల సమయంలో రైతు రుణమాఫీ పైన ప్రకటన చేయమని పలువురు కోరినా నాను సాధ్యం కాని హామీ ఇవ్వనని తానే ప్రకటన చేయని విషయాన్ని తాజాగా అసెంబ్లీలో జగన్ గుర్తు చేసారు.

ఎన్నికల వరాలు

ఇప్పుడు జగన్ రుణమాఫీ నిర్ణేతల మొత్తం వరకు చేస్తానని హామీ ఇవ్వటం ఖాయమని భావిస్తున్నారు. సామాజిక పెన్షన్ రూ 3 వేల నుంచి రూ 4వ వేలకు పెంచుతారనే అంచనాలు ఉన్నాయి. అదే విధంగా మహిళా ఓట్ బ్యాంక్ ను ప్రధానంగా నమ్ముకున్న జగన్ మధ్య, దిగువ తరగతి మహిళలకు ఆర్థికంగా తోడ్పాటు అందించటంతో పాటుగా వారి స్వశక్తి పీద ఎదిగేలా కొత్త ప్రణాళికలను ప్రకటించేందుకు సిద్ధం అయ్యారని తెలుస్తోంది.

2019లో ప్రకటించిన పథకాలను కొనసాగిస్తూనే వారికి ప్రభుత్వం నుంచి తోడ్పాటు అందేలా కీలక పథకం ప్రతిపాదన చేయనున్నట్లు సమాచారం. ఉద్యోగ సంఘాలతోనూ త్వరలో ప్రభుత్వ చర్చలు చేయనుంది. వారికి ఐఆర్ ప్రకటన దిశగా నిర్ణయం ఉంటుందని సమాచారం. దీంతో.. అనంతపురం సభ వేదికగా జగన్ ప్రకటించే ఎన్నికల వరాల పైన ఉత్కంఠ కొనసాగుతోంది.

4178 కోట్ల రూ.లతో ఏర్పాటయ్యే పరిశ్రమలకు వర్చువల్‌గా శంఖుస్థాపన, ప్రారంభోత్సవం

యూనిట్ శంఖుస్థాపన జరుగుతోందన్నారు. అలాగే తిరుపతి జిల్లాలో హెల్లా ఇన్ఫ్రా మాన్యుఫాక్చరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 260 కోట్లతో 400 మందికి ఉపాధి కల్పించే ఏవిసి పైపులు మరియు పిట్టింగ్స్ యూనిట్, రిలయెన్స్ ఎనర్జీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 8 ప్రాంతాల్లో 1024 కోట్లతో 576 మందికి ఉపాధి కల్పించేందుకు ఏర్పాటు చేస్తున్నకంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్లు, అనకాపల్లి జిల్లా పరవాడలో వెసువియస్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో 250 కోట్లతో 500 మందికి ఉపాధి కల్పించేందుకు ఏర్పాటు చేస్తున్న యూనిట్‌కు శంఖుస్థాపన చేస్తున్నట్లు చెప్పారు. అదే విధంగా ఏపీఐఐసీ ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి స్పెషల్ ఏరియాలో 423 కోట్ల రూపాయలతోను, అనకాపల్లి జిల్లా నక్కపల్లి స్పెషల్ ఏరియాలో 395 కోట్లతో యూనిట్లు ఏర్పాటు అవుతున్నాయని తెలిపారు. ఎపిఇడి జిల్లా జగ్గయ్య పేటలో ఏపి ఎంఎస్ఎంఇ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 8కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన గోల్డ్ క్లస్టర్ కామన్ ఫెసిలిటీ కేంద్రాన్నిమంత్రి వర్యుల చేతుల మీదగా లాంఛనంగా ప్రారంభించుకోవడం జరుగుతోందన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం మరియు ఏపి ఎంఎస్ఎంఇ సంయుక్త భాగస్వామ్యంతో రాష్ట్ర వ్యాప్తంగా 118 కోట్ల రూ.లతో నిర్వహించనున్న ర్యాంపు కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం జరుగుతోందన్నారు.

అనంతరం ఏపి ఎంఎస్ఎంఇ ఒన్ పేరట రూపొందించిన వెబ్ సైట్‌ను, ర్యాంప్ (Raising & Accelerating MSME Productvity) కార్యక్రమాన్నిమంత్రి అమర్నాథ్ లాంఛనంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఏపిఐఐసి ఎండి ప్రవీణ్ కుమార్, పరిశ్రమల శాఖ కమిషనర్ సిహెచ్. రాజేశ్వర్ రెడ్డి, సిఇఓ ఏపి ఎంఎస్ఎంఇ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సీదు మాధవన్, ఆదిత్యా బిర్లా గ్రూపు సంస్థ ఏపి తెలంగాణా హెడ్ రాచిట్ రిలయెన్స్ బయో ఎనర్జీ కి చెందిన వివేక్ తనేజ, హెల్లా ఇన్ఫ్రా మాన్యుఫాక్చరింగ్ సంస్థకు చెందిన సౌత్ ఇండియా హెడ్ కెశవ్ రఘునాథ్, వెసువియస్ ఇండియా లిమిటెడ్‌కు చెందిన రోహిత్ బహెటి, జగ్గయ్యపేట గోల్డ్ క్లస్టర్ ఎండి రామకృష్ణ, పరిశ్రమల శాఖ అధికారులు పాల్గొన్నారు. వర్చువల్‌గా ఆయా జిల్లాల కలక్టర్లు, పలుపురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం ఆయా కంపెనిల ప్రతినిధులను పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్నాథ్ దుస్సాలువ, జ్ఞాపికలతో సత్కరించారు.

ఏయూలో ఫుడ్ టెస్టింగ్ లాబరేటరీ ప్రారంభం

పనిచేస్తుంది.

ఏయూలో ఫుడ్ సైన్స్ కోర్సు

ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇప్పటికే ఫుడ్ సైన్స్ టెక్నాలజీ రంగంలో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నిపుణులతో తీర్చిదిద్ది అందించే విధంగా కోర్సును రూపకల్పన చేసి నిర్వహిస్తోంది. 2022 లో ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి దీనిని ప్రారంభించారు. గత రెండు సంవత్సరాలుగా కోర్సు విజయవంతంగా నిర్వహిస్తున్నారు. నూతన విద్య విధానంలో సూచించిన విధంగా ఈ కోర్సులో మల్టీ ఎగ్జిట్, మల్టీ ఎంట్రీ ఆప్షన్ కలిగి ఉంది. మొదటి సంవత్సరం పూర్తిచేస్తే సర్టిఫికేట్, రెండవ సంవత్సరం పూర్తిచేస్తే డిప్లమా, మూడవ సంవత్సరం పూర్తిచేస్తే డిగ్రీ, నాల్గవ సంవత్సరం పూర్తిచేస్తే ఆనర్స్, ఐదవ సంవత్సరం పూర్తిచేస్తే పీజి డిగ్రీలను అందిస్తారు. ఎంటర్‌ప్యూనర్‌షిప్ ఓరియంటెడ్‌గా ఈ కోర్సును డిజైన్ చేసి అందిస్తున్నారు. ఏయూలో ఈ కోర్సును చదువుతున్న విద్యార్థులు ఫుడ్ సైన్స్ రంగంలో రీసెర్చ్, ఇన్నోవేషన్ జరపడానికి ఉపయుక్తంగా ఈ ల్యాబ్ నెలుస్తుందన్నారు. ప్రస్తుతం కెమిస్ట్రి విభాగంలో ఏర్పాటైన ఈ ల్యాబ్‌ని త్వరలో ఏయూలో నూతనంగా నిర్మించిన ఎలెమెంట్ భవనంలోకి మార్పు చేస్తారు.

ప్రస్తుతం తొలిదశలో రూ 5 కోట్లతో అవసరమైన అధునాతన పరికరాలు సమకూర్చారు. ఇప్పటికే డిఫెన్స్ ఫుడ్ రీసెర్చ్ ల్యాబరేటరీ (డిఎఫ్ఆర్ఎల్)తో ఏయూ అధికారులు చర్చించడం, మైసూరులోని డిఎఫ్ఆర్ఎల్ ల్యాబ్‌ని సందర్శించడం సైతం జరిగింది. పీర సహకారం, సూచనలు సైతం స్వీకరించి బారీ స్థాయిలో ఫుడ్ టెస్టింగ్, ఇన్నోవేషన్ సెంటర్‌గా సిద్ధం చేస్తారు. ఈ మెగా ప్రాజెక్టుకు దాదాపు రూ.18 కోట్లు వరకు ఖర్చవుతుందని ఏయూ వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి తెలిపారు.వాగినింగెన్ విశ్వవిద్యాలయం నుంచి మరొక రూ 5 కోట్లు సమకూరనున్నాయి. స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ ల్యాబ్‌గా దీనిని తీర్చిదిద్దాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన రెడ్డి సూచించారన్నారు. దానికి అనుగుణంగా ఈ మెగా ప్రాజెక్టును పూర్తిచేస్తామన్నారు. ల్యాబ్‌కి అవసరమైన సర్టిఫికేషన్లు దరఖాస్తు చేస్తున్నామన్నారు. రానున్న అరు నెలల కాలంలో ఫుడ్ టెక్నాలజీ, పరిశ్రమలకు ఉపయుక్తంగా నిలవే ఇన్నోవేషన్ కేంద్రంగా దీనిని తయారు చేస్తామన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో అత్యధికంగా లభించే సైనాపిల్, పనస, మామిడి పండ్లను శీతలీకరణంలో బధ్రపరచడం, వీటినుంచి ఉత్పత్తులను తయారుచేసి, వాణిజ్యపరంగా లాభదాయకంగా సైరంను చేయడం లక్ష్యంగా భవిష్యత్ పరిశోధనలు ఈ కేంద్రం నుంచి జరుపుతామని వీసీ ప్రసాద రెడ్డి తెలిపారు.

పంచాంగం

గురువారం 15-02-2024
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం . హేమంత ఋతువు
మాఘ మాసం

తిథి : శు. షష్ఠి సా. 04.19
నక్షత్రం : అశ్వని ప. 03.13
వర్జ్యం : ఉ. 11.28 ల 12.58

జనసేన పార్టీ అధ్వర్యంలో కోర్ కమిటీ సమావేశం

రాంబిల్లి, (విశాఖ సమాచారం): మండలంలో వెల్మూరు పంచాయతీ విజయ రామపుర అగ్రహారం (సంతపాలెం)లో గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు నగేష్ ఆధ్వర్యంలో బుధవారం నాడు కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మండల జనసేన పార్టీ అధ్యక్షులు పప్పల నూకన్న దొర హాజరయ్యారు. ఈ సందర్భంగా నూకన్న దొర మాట్లాడుతూ గ్రామంలో జనసేన పార్టీని మరింతగా బలోపేతం చేసేందుకు పార్టీ కార్యకర్తలు, జనసైనికులు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. పార్టీలోకి నూతన కార్యకర్తలను ఎప్పటికప్పుడు ఆహ్వానించాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున పార్టీని గెలిపించుకునే దిశగా ఓటర్లతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ వారికి జనసేన పార్టీ సిద్ధాంతాలను తెలియజేయాలన్నారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చోడిపల్లి ప్రసాద్, మండల నాయకులు ఎరిపల్లి నాగరాజు, కోర్ కమిటీ సభ్యులు రుత్తల శ్రీను, చోడిపల్లి మంగరాజు, గంగరాజు మరియు వివిధ గ్రామాల క్రియాశీలక నాయకులు పాల్గొన్నారు.

శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

కార్డోరియం ప్లస్

కావల్సిన వారు సంప్రదించండి:
9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను తొలగింగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా బయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీపీఎంపీ, బీపీఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి.
స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.
మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.
అందరూ ఆరోగ్యంగా ఉండండి.



జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179
Compli

విశాఖ సమాచారమ్

గురువారం 15-02-2024

ప్రజాస్వామ్య మూల స్తంభాలు

భారత ప్రజాస్వామ్య సౌధానికి నాలుగు మూల స్తంభాలను గుర్తించారు. ఈ స్తంభాల విలువను నాలుగు రంగాలకు ఆపాదించారు. మొదటిది పాలనా వ్యవస్థ. ఇందులో ప్రధాన మంత్రి, రాష్ట్రపతి, కేంద్ర మంత్రులు, ముఖ్య మంత్రులు, గవర్నర్లు, ఇతర మంత్రులు, బాధ్యతలు కలిగిన ప్రజాప్రతినిధులు ఉంటారు. వీరిలో 99శాతం మంది ప్రజలచే ఎన్నుకోబడిన వ్యక్తులే ఉంటారు. దేశ సంపదను, సౌభాగ్యాన్ని, శాంతి భద్రతలను కాపాడతారనే అత్యంత నమ్మకంతో ప్రజలు తమ ప్రతినిధులను ఓటు ద్వారా ఎన్నుకొని పాలనా వ్యవస్థలో కూర్చోబెడతారు. అలాంటి విశ్వసనీయతకు ప్రాణాలు సహితం అర్పించగలిగే ధీరోదాత్తతో ప్రజా ప్రతినిధులు జీవించాలని రాజ్యాంగం సూచిస్తోంది. కాని 'కనకపు సింహాసనంపై .....' అనే సామెతను అనేక మంది ప్రజాప్రతినిధులు ప్రదర్శిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహేళన చేస్తున్నారు. కాలం కలిసిరాని వారు జైళ్ళకు వెళుతున్నప్పటికీ అనేక మంది అధ్వాన్న జాతక దుష్టులు ఆయా పదవులలో దిగ్విజయంగా మరల మరల ఎన్నికవుతూ కొనసాగుతూనే ఉన్నారు.

ఇలాంటి ప్రజాస్వామ్య పాలనలో పాలకవర్గానికి వ్యతిరేకంగా ప్రతిపక్షం అనేదాన్ని కూడా రాజ్యాంగం ఏర్పాటు చేసింది. నూరుశాతం ప్రతినిధులు ఒకే పార్టీకి చెందినవారయ్యిండి ఒక్కరి నాయకత్వంలోనే పని చేస్తే వారికి జవాబుదారీ ఉండదు అనే ఉద్దేశంతో ప్రతిపక్షం ఎల్లప్పుడూ పాలకవర్గం యొక్క నిర్ణయాలను, పాలనా విధానాన్ని సమీక్షిస్తూ చట్టసభలలో తగినట్లుగా స్పందిస్తూ ఉంటుంది. అయితే ప్రతిపక్షం కూడా నూరు శాతం నిజాయితీగా ప్రజల పక్షాన వకాల్తా తీసుకుని ధర్మం కోసం పోరాడాలని రాజ్యాంగం చెబుతోంది. కాని విదేశీ శక్తుల ప్రభావానికి లోనైన కొందరు పార్టీల నేతలు అధిక కాలం ప్రతిపక్షంలోనే కొనసాగుతూ మంచిని, చెడును ఒకే దాటన కడ్డేస్తూ విపక్షణ మరచి వారికి తోచినట్లుగా విమర్శలతో కాలం వెళ్ళబుచ్చుతూ ఉంటారు. వీరు తమ అనమ్మతిని చట్ట సభలలో హుందాగాను, గౌరవప్రదంగాను, రాజ్యాంగబద్ధంగాను తెలియజేయకుండా ప్రజలు చూస్తున్నారనే భావన కూడా లేకుండా తమ స్థాయిని దిగజార్చుకునేలా ప్రవర్తిస్తున్నారు. అధికారపక్షం నేతలు అవినీతికి పాల్పడుతుంటే వారితో భుజం కలిసే ప్రతిపక్ష నేతలు కూడా మన దేశంలో అనేక మంది ఉన్నారు.

ద్వితీయ స్తంభంగా అధికార యంత్రాంగాన్ని చెప్పుకుంటారు. ప్రజల ధనం, ఆస్తి, భద్రత ఏరి చేతుల్లో ఉంచింది రాజ్యాంగం. పాలకవర్గ నేతలు ఆదేశాలు జారీ చేస్తే దానిలో ఉచితానుచితాలు పరిశీలించి చట్టబద్ధంగా మార్గదర్శి తమ తమ విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు పూర్తిగా వీరు జవాబుదారీగా ఉండాలని రాజ్యాంగం నిర్వచించింది. అయితే అవినీతి, ప్రలోభం, ఆశ్రిత పక్షపాతం, భయం వంటి కారణాలతో వీరు ప్రజల ఆస్తులను లూటీ చేస్తున్నారు. వ్యక్తిగత అవినీతితో పాటుగా నేతలతో కుమ్మక్కై చేసిన తప్పిదాలకు కూడా వీరు బలి అవుతున్నారు. ఎంత మంది ఎన్ని విధాలుగా బలి అవుతున్నా శిక్షలు అనుభవిస్తున్నా మిగిలిన వారిలో మాత్రం మార్పు రావడం లేదు.

ప్రజాస్వామ్య మూడవ స్తంభం యొక్క గొప్పదనాన్ని న్యాయ వ్యవస్థకు అంకితమిచ్చారు. దేశంలో సామాన్యుడి మొదలు ఎలాంటి వారికైనా అతి పెద్ద నమ్మకమైన దిక్కుగా న్యాయవ్యవస్థ నిలబడింది. రాజ్యాంగంలో ఉన్న అనేక అధికరణలు, ఎన్నో మార్లు మార్పు చేయబడిన చట్టాలు, మార్గకుండా బ్రిటిష్‌కాలం నుండి కొనసాగుతున్న కొన్ని చట్టాలు న్యాయ వ్యవస్థను చాలా సార్లు న్యాయం చెయ్యనివ్వకుండా అడ్డుకుంటున్నాయి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు గడిచినప్పటికీ చదువుకున్న వారి శాతం 60 శాతానికి పైబడినప్పటికీ చట్టంపట్ల ప్రజలకు అవగాహన కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి. చట్ట రీత్యా ఏది నేరమో, ఏది సవ్యమో ప్రజలకు తెలియనే తెలియదు. కేవలం విజ్ఞతతో మాత్రమే భారతీయులు సబబుగా ఉంటే ప్రవర్తనను చట్టబద్ధమైనది గాను, మరొకరికి హాని కలిగించే ప్రవర్తనను నేరపూరితమైనది గాను భావిస్తూ జీవిస్తున్నారు. చట్టం గురించి అవగాహన కల్పించకుండా, నేరాలు జరగకుండా నిరోధించకుండా ప్రజలను శిక్షించడం ప్రజాస్వామ్య విరుద్ధమైన విషయమైనప్పటికీ చట్టం గురించి తెలియదు అని ముద్దాయి చెబితే న్యాయ వ్యవస్థ దానిని అంగీకరించే స్థితిలో లేదు. న్యాయవాదుల వాదనాపటిమ ఎన్నో సందర్భాలలో నేరస్థులను సంపూర్ణంగా రక్షిస్తుండగా అమాయకులు బలి అయిపోవడం అనాదిగా వస్తూనే ఉంది. న్యాయం కోసం పోరాటం మన దేశంలో ఎంతో ఖరీదైన విషయంగా మారిపోయింది. ప్రభుత్వం బీదవారైన బాధితుల కోసం ఉచిత న్యాయ సేవా వ్యవస్థను ఏర్పాటు చేసినప్పటికీ అది బాధితుల అదృష్టం పైనే ఆధారపడి నడుస్తోంది. న్యాయం కోసం పోరాడేందుకు తగిన ధనం లేక, ఇతరుల మద్దతు లేక, నేరారోపణలలో అమాయకంగా జైళ్ళలో మగ్గిపోతున్నవారి సంఖ్య మన దేశంలో ఎంతో ఉంది.

వ్యవసానికి పై మూడు వ్యవస్థలు ప్రజాస్వామ్య నిర్వచనంలో రాజ్యాంగబద్ధమైనవిగా ప్రకటించబడగా ఖాళీగా ఉన్న నాల్గవ స్తంభాన్ని పాత్రికేయ వ్యవస్థకు ఆపాదించారు. పాత్రికేయ వ్యవస్థ ప్రజల పట్ల అత్యంత తెలివైన కాపలా సునకంగా ప్రవర్తిస్తుందని, ఎటువంటి అన్యాయం జరిగినా వెంటనే ఎవరిపైనైనా విరుచుకు పడుతుందని పెద్దలు ఉవాచించేవారు. ప్రజలలో కూడా పత్రికా వ్యవస్థ పట్ల తొలుత అలాంటి గౌరవమే ఉండేది. కాలక్రమేణా ఈ వ్యవస్థలో విదేశీ పెట్టుబడులు స్వీకరించడం ప్రారంభం కావడంతో 90శాతం వ్యవస్థ విదేశీ పెట్టుబడిదారుల ఆదేశాలకు అనుగుణంగా మారిపోయింది. ప్రభుత్వాలు కూడా ప్రజలకు నిస్వార్థ సేవలందిస్తున్న మీడియాను తమకు అనుకూలంగా లేకపోతే అనేక విధాలుగా అణగద్రొక్కడం 50 ఏళ్ళ క్రితమే ప్రారంభమైంది. ఎమర్జెన్సీ చీకటి రోజులలో ఈ ప్రభావం అధికంగా కనబడగా అది ఈ నాటికీ ప్రస్ఫుటంగానే కనబడుతోంది. ఒడిదుడుకులు తట్టుకోలేని ప్రజాస్వామ్య నాల్గవ మూలస్తంభపు తెలివైన సునకాలు తోక ముడవగా రోడ్డపై లభించే ఆహారానికి అలవాటు పడ్డ గ్రామ సింహాలు నాల్గవ స్తంభాన్ని మొయలేక మొయలేక మోస్తున్నట్లుగా ప్రవర్తిస్తున్నాయి. కార్పొరేట్ విద్య ప్రభావం కారణంగా ఈ నాలుగు మూల స్తంభాల గురించి విద్యార్థులకు సహితం ఏమీ తెలియని పరిస్థితులు నెలకొనగా, తెలిసినా పట్టించుకోలేని దుస్థితిలో మిగిలిన వ్యవస్థలు ఉన్నాయి. స్వాతంత్ర్యం కోల్పోయినప్పుడు పొరిడిన యోధుల ధీర గాథలు కూడా నేడు పాఠ్యాంశాలలో మృగ్యమయ్యాయి.

దక్షిణ మధ్య రైల్వే

ఆఫీస్ ఆఫ్ ది చీఫ్ పర్సనల్ ఆఫీసర్
వాల్తేరు డివిజన్, విశాఖపట్నం
www.srdomadrasrly.gov.in ఫోన్ నంబర్ లేదు

ఆర్.ఆర్.బి. నోటిఫికేషన్ నెం. 01/2024

ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానించడమైనది

ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: 15.03.2024 (23:59 గంటలు)

ఆన్‌లైన్ పరీక్ష తేదీ: 15.04.2024 నుండి

వివరాలకు: www.rrbchennai.gov.in

దక్షిణ మధ్య రైల్వే

ఆఫీస్ ఆఫ్ ది చీఫ్ పర్సనల్ ఆఫీసర్
వాల్తేరు డివిజన్, విశాఖపట్నం
www.srdomadrasrly.gov.in ఫోన్ నంబర్ లేదు

ఆర్.ఆర్.బి. నోటిఫికేషన్ నెం. 01/2024

ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానించడమైనది

ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: 15.03.2024 (23:59 గంటలు)

ఆన్‌లైన్ పరీక్ష తేదీ: 15.04.2024 నుండి

ఇ-టెండర్ నోటీసు నం. డివి.నం.56/ఇఎస్/ఎస్‌ఇ/04/2024/జీటీ.

తేదీ : 12-02-2024

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకం చేసిన దారు దిగువ పేర్కొన పనుల కొరకు తేదీ : 28-03-2024 గం. 14.00 లకు ఈ-టెండర్లు ఆహ్వానించడమైనది.

వ.నెం.: 01 ఈ-టెండరు నెం.: 04_ఇఎస్_ఎస్‌ఇ_24_జీటీ పని పేరు : దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ యొక్క సికింద్రాబాద్ డివిజన్ యందు గతిశక్తి యూనిట్ కొరకు జనరల్ కన్స్ట్రక్షన్ సర్వీస్ నిర్వహణకుగాను నియమించు ప్రతిపాదన. అంచనా విలువ: రూ. 3,07,08,262.79/- (రూపాయలు: రూ. 3,03,600/- పూర్తి చేయు కాలము: 24 నెలలు మొసిఫికేషన్ లేదు:----- ఇదే తరహా పనికి సంబంధించిన ప్రామాణికత అర్హతలు: మెస్సర్స్‌తో యొక్క అంచనాల ప్రతిపాదికలు ప్రతిపాదిత (ఆర్‌ఓఎఫ్) పత్రం కొరకు వర్తించదగినది.

1. టెండరు డాక్యుమెంట్ ఈ-టెండరింగ్ విధానంలో మాత్రమే సాధ్యమవుతుంది. మాన్యువల్ లేదా ఇతర పద్ధతులు చెల్లుబాటు కావు.

2. టెక్నికల్ టెండరు డాక్యుమెంటులో ధరావతుకు ఆర్‌టీజీఎస్ చెల్లింపు రుజువు మాత్రమే చేయవలసిందిగా కోరడమైనది.

3. టెక్నికల్ టెండరు డాక్యుమెంటులోని జనరల్ టెర్మ్స్ అండ్ కండిషన్స్ గుర్తింపు సంఖ్యను పొందిన టెండరుతో బాటుగా సమర్పించవలసిందిగా మనవి చేయడమైనది.

ఎస్ఎస్ఇ (ఎస్) గతి శక్తి, సికింద్రాబాద్

ADVT/858

ఎలక్ట్రానిక్ ఫార్మాట్‌లో మాత్రమే టెండర్లు ఆహ్వానించబడతాయి

ఎలక్ట్రానిక్ ఫార్మాట్‌లో మాత్రమే టెండర్లు ఆహ్వానించబడతాయి

బ్రేక్‌ఫాస్ట్‌లో ఈ ఆహారాలు తినకండి

ప్రస్తుత కాలంలో పని బిజీలో పడి ఎవరూ ఆరోగ్యంపై అంతగా శ్రద్ధ చూపడం లేదు. జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారం, పలు అనారోగ్య సమస్యలకు కారణమవుతున్నాయి. అయితే, ఉదయం ఎంత బాగా ప్రారంభమైతే మీ రోజు అంత మెరుగ్గా ఉంటుంది. అంటే అల్పాహారం విషయంలో మాత్రం అస్సలు లైట్ తీసుకోవద్దంటున్నారు.

అల్పాహారంలో ఫైబర్, ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వును మాత్రమే తీసుకోవాలి. అయితే కొంత జాగ్రత్త కూడా అవసరం. అల్పాహారంలో ఏవి పడితే అవి తింటే ఆరోగ్యం పాడవుతుంది. ముఖ్యంగా బ్రేక్‌ఫాస్ట్‌లో కొన్ని పదార్థాలు తినుకోకూడదు.

గత కొన్ని సంవత్సరాలుగా అల్పాహారం సమయంలో తృణధాన్యాలకు సంబంధించిన బ్రెడ్ లు తినే ధోరణి చాలా పెరిగింది. అయితే ఇవి ప్రాసెస్ చేసి తయారు చేయబడినందున ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. అందులో తృణ ధాన్యం పరిమాణం చాలా తక్కువగా ఉంటుంది. చక్కెర పరిమాణం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల, ఇది మధుమేహం, ఊబకాయం, గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది.

ఉదయం పూట పండ్లు, వాటి రసాలను తాగడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని భావిస్తారు. అయితే కొందరు మార్కెట్‌లో లభించే ప్యాక్ చేసిన పండ్ల రసాలను తీసుకుంటారు. ప్యాక్ చేసిన జ్యూస్‌లలో అధిక మొత్తంలో ప్రిజర్వేటివ్‌లు, షుగర్ ఉంటాయి. ఇవి మన ఆరోగ్యాన్ని పాడు చేస్తాయి కావున ఈ అలవాటును మార్చుకోండి.

ఈ రోజుల్లో బ్రేక్‌ఫాస్ట్‌లో పెరుగుకు బదులుగా రుచిగల పెరుగులను తినే ట్రెండ్ చాలా పెరిగింది. అయితే ఈ ఫుడ్ ఐటమ్‌లో షుగర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది మన రక్తంలో చక్కెర స్థాయిని పెంచుతుంది. అందుకే ఉదయం పూట దీనిని తినకూడదు.

చర్మం చాలా జిడ్డుగా ఉందా? అయితే ఈ ఆయుర్వేద చిట్కాలను ప్రయత్నించండి

ఒక్కొక్కరికి ఒక్కో రకమైన చర్మం ఉంటుంది. కొందరికి డ్రై స్కిన్, కొందరికి అయిల్ స్కిన్ మరియు చాలా మంది చాలా సెన్సిటివ్ స్కిన్ కలిగి ఉంటారు. ముఖ్యంగా అన్ని కాలాల్లో కొంతమందికి జిడ్డు చర్మం సమస్యగా ఉంటుంది.

ముఖ్యంగా వేసవిలో మీ చర్మం లేదా చర్మం జిడ్డుగా ఉండటమే కాకుండా వేసవిలో ఎక్కువగా చెమట పట్టడం వల్ల కూడా చాలా సమస్యలు వస్తాయి. కానీ చింతించకండి. ఎలాంటి రసాయనాలు వాడకుండా ఇంట్లోనే ఆయుర్వేద ఉత్పత్తులను ఉపయోగించి మీ చర్మాన్ని సంరక్షించుకోవచ్చు.

చందనం/గంధం పొడి:

అర చెంచా గంధపు పొడిని నీళ్లలో కలిపి పేస్ట్‌లా చేసుకోవాలి. దీన్ని ముఖానికి పట్టించి పది నిమిషాల తర్వాత కడిగేయాలి. జిడ్డు చర్మానికి ఇది చక్కటి పరిష్కారం. అంతేకాకుండా, మొటిమలు, డార్క్ సర్కిల్ అన్ని సమస్యలు కూడా తొలగిపోతాయి.

గోధుమ పిండి, నిమ్మరసం:

గోధుమ పిండి, పసుపు మరియు నిమ్మరసం కలపండి. నిమ్మరసానికి బదులుగా పెరుగు కలుపుకోవచ్చు. దీన్ని ఫేస్ ప్యాక్ లాగా మిక్స్ చేసి ముఖానికి అప్లై చేయాలి. దీన్ని ముఖానికి, మెడకు పట్టించి పదినిమిషాలు ఆరనివ్వి తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా చేస్తే ముఖం కాంతివంతంగా మారి జిడ్డు చర్మం తొలగిపోతుంది. గోధుమ పిండికి బదులుగా కడ్లీ పిండిని కూడా ఉపయోగించవచ్చు. చిక్‌పా పిండి కూడా జిడ్డుగల చర్మానికి అద్భుతమైన చికిత్స. కానీ కొంతమందికి, చిక్‌పా పిండిని ఉపయోగించడం వల్ల చర్మం పాడిబారుతుంది. కాబట్టి ముందుగా వేరుశెనగ పిండి మీ చర్మానికి సరిపోతుందో లేదో చెక్ చేసుకోండి.

పాలు: జిడ్డు చర్మానికి పాలను అప్లై చేయడం వల్ల మరిన్ని సమస్యలు వస్తాయని చాలా మంది అనుకుంటారు. కానీ ఇది తప్పు. పాలు యొక్క క్లెన్సర్ లక్షణం ముఖం యొక్క చర్మాన్ని లోతుగా రక్షిస్తుంది మరియు చర్మంలోని అయిల్ కంటెంట్‌ను కూడా తొలగిస్తుంది. ఇది చర్మం పాడిబారకుండా కూడా చేస్తుంది. పాలతో ముఖాన్ని కడుక్కోవడం వల్ల చర్మంలోని రంధ్రాలు సెబమ్ లేదా ఆయిల్‌తో మూసుకుపోకుండా నిరోధించవచ్చు.

తేనె దాదాపు ప్రతి ఒక్కరి ఇంట్లో నెయ్యి ఉంటుంది. ఇది జిడ్డు మరియు పొడి చర్మానికి రక్షణను అందిస్తుంది. చర్మం యొక్క ఉత్తమ సహజ మాయిశ్చరైజర్ లాగా పనిచేస్తుంది. తేనెను సన్నగా ముఖానికి రానుకుని 15 నిమిషాల తర్వాత కడిగేస్తే ముఖంలో మెరుపు పెరగడమే కాకుండా వయసు పైబడిన మచ్చలు కూడా తొలగిపోతాయి.

ముల్తానీ మిట్టి ముల్తానీ మిట్టి జిడ్డు చర్మానికి ఉత్తమమైన ఔషధం. ముల్తానీ మిట్టి అన్ని రకాల చర్మాలకు చికిత్స చేయగలదు, జిడ్డు చర్మాన్ని పదిరెండుగంటలలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ముల్తానీ మిట్టిని ఒక గిన్నెలో వేసి అవసరమైనంత రోజ్ వాటర్ వేసి పేస్ట్ లా చేసుకోవాలి. ఈ పేస్ట్‌ని ముఖం, మెడపై రాసి ఆరిపోయే వరకు అలాగే ఉంచాలి. తర్వాత కడగాలి. ఇలా రెగ్యులర్ గా చేస్తే జిడ్డు చర్మం పోయి హెల్తీ గ్లోయింగ్ స్కిన్ మీ సొంతం అవుతుంది.

కలబంద సహజసిద్ధమైన అలోవెరా జెలిని ముఖానికి అప్లై చేయడం వల్ల జిడ్డు చర్మం తొలగిపోవడమే కాకుండా ముఖంలో మెరుపు పెరుగుతుంది. ముఖంపై వృద్ధాప్య గుర్తులను నివారిస్తుంది. రాత్రి పడుకునే ముందు అలోవెరా జెల్ ను ముఖానికి రానుకుంటే చాలా మంచిది.

డయాబెటిక్ వ్యాధిగ్రస్థులు చెరుకు రసం తాగకూడదా?

అయితే చెరుకు రసం ఆరోగ్యపరంగా ఎంత మంచిదైనా కొందరు ఎట్టి పరిస్థితుల్లోనూ తాగకూడదు. పొరపాటున కూడా తాగకూడదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. చెరుకు రసం ఎవరెవరు, ఎలాంటి వాళ్లు తాగకూడదో పరిశీలిద్దాం.

వేసవి వచ్చిందంటే చాలు చెరుకు రసం బండ్లకు డిమాండ్ పెరుగుతుంటుంది. చెరుకు రసంతో శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది. చెరుకురసంలో కాల్షియం, ఇత్తడి, ఐరన్ పుష్కలంగా లభిస్తాయి. ఈ పోషకాలు శరీరానికి చాలా అవసరం. చెరుకు రసం క్రమం తప్పకుండా తాగుంటే బరన్ లోపం ఉండదు. అయితే కొందరు చెరుకు రసం అతిగా సేవించకూడదు. కొందరు అస్సలు తాగకూడదు.

డయాబెటిస్ వ్యాధిగ్రస్థులు చెరుకురసం తాగడం మంచిది కాదు. ఎందుకంటే చెరుకురసం గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉంటుంది. దాంతో మధుమేహం వ్యాధిగ్రస్థులకు హాని కల్గిస్తుంది. ఇక జలుబు, తుమ్ములు బాధిస్తుంటే చెరుకు రసానికి దూరంగా ఉండాలి. లేకపోతే ఈ సమస్య మరింత పెరుగుతుంది. ముఖ్యంగా శీతాకాలంలో చెరుకు రసం తాగితే అనర్థాలే ఎక్కువ.

కొంతమందికి వివిధ కారణాలతో కడుపు సంబంధిత సమస్యలుంటాయి. ఈ సమస్యలతో బాధపడేవాళ్లు చెరుకు రసం తాగకపోవడమే మంచిది. ఎందుకంటే కడుపులో సమస్య ఉన్నవుడు సహజంగానే జీర్ణక్రియ దెబ్బతింటుంది. ఈ పరిస్థితుల్లో చెరుకు రసం తాగడం అలవాటు చేసుకుంటే సమస్య మరింత పెరుగుతుంది. కొంతమందికి పళ్లలో సమస్య ఉంటుంది. ఈ సమస్య ఉన్నవాళ్లు చెరుకురసం తాగకూడదు. ఎందుకంటే ఇందులో ప్రకృతి సహజ సిద్ధ పంచదార పెద్దమొత్తంలో ఉంటుంది. దాంతో పళ్లకు నష్టం కలుగుతుంది.

నానబెట్టిన వేరుశెనగ ఉదయాన్నే తింటే సూపర్ బెనిఫిట్స్

వేరుశనగను సామాన్యుడి జీడిపప్పు అంటారు. వేరుశనగలో ఫాస్పరస్, ప్రోటీన్లు, లిపిడ్లు, ఫైబర్, విటమిన్లు, పొటాషియం, కాపర్, ఐరన్, సెలీనియం, జింక్, కాల్షియం వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి.

వేరుశెనగలో మోనోఅన్ శాచురేటెడ్, పాలిఅన్‌శాచురేటెడ్ కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. అవి గుండెకు ఆరోగ్యకరమైన కొవ్వులు. ఇవి చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయ పడతాయి. వేరుశెనగలో రెస్వెరాట్రాల్ వంటి యాంటీఆక్సిడెంట్లు అధిక స్థాయిలో ఉండటం వల్ల హృదయనాళ ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. ఈ గింజలను నీటిలో నానబెట్టడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.

నానబెట్టిన వేరుశెనగలను ఉదయాన్నే ఖాళీ కడుపుతో తినడం వల్ల కలిగే 7 ప్రయోజనాలు ఇవే.

శనగలు యాంటీఆక్సిడెంట్లకు మంచి మూలం. ఇవి రోగనిరోధక శక్తిని బలపరుస్తాయి. అనేక వ్యాధులు, ఇన్ఫెక్షన్లను నియంత్రించగలదు. నానబెట్టిన వేరుశెనగలోని యాంటీఆక్సిడెంట్స్ ఫ్రీ రాడికల్స్‌తో పోరాడడంలో సహాయపడతాయి, ప్రాణాంతక కణాలను బాడీలో పెరగకుండా నివారిస్తాయి.

నానబెట్టిన వేరుశెనగలను ఖాళీ కడుపుతో తినడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. గ్యాస్, ఉబ్బరం, మలబద్ధకం, అసిడిటీ సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు.

నానబెట్టిన వేరుశెనగలను రోజూ ఉదయం తింటే రక్తప్రసరణ మెరుగు పడుతుంది. ఇది గుండెపోటు, గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

క్యాల్షియం, మెగ్నీషియం సమృద్ధిగా ఉన్న వేరుశెనగలను నీటిలో నానబెట్టి ఉదయం ఖాళీ కడుపుతో తింటే ఎముకలు బల పడతాయి. ఎముక సంబంధిత సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది.

నట్స్‌లో రోగనిరోధక శక్తిని పెంచే యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఫలితంగా, అనేక అంటువ్యాధులు, వ్యాధులను నివారించవచ్చు.

నానబెట్టిన వేరుశనగలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఫైబర్‌సేగుల కదలికలను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం నుంచి రిలీఫ్ ఇస్తుంది.

వేరుశెనగలో ఉండే కొవ్వు అమ్లాలు, విటమిన్ల కంటి చూపును, జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తాయి.

గ్రీన్ యాపిల్స్‌తో డబుల్ బెనిఫిట్స్

యాపిల్ ఎన్నో పోషకాలు, ప్రోటిన్లకు మూలం. అందుకే రోజుకు ఒక యాపిలను తినాలని చెబుతారు ఆరోగ్య నిపుణులు. అందరూ ఎక్కువగా రెడ్ యాపిల్ తింటారు. కానీ గ్రీన్ యాపిల్ వల్ల కూడా ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. గ్రీన్ యాపిల్‌లో కాల్షియం, ఐరన్, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్న కారణంగా పలు వ్యాధులను దూరం చేస్తాయి.

ఎముకలను దృఢంగా చేస్తాయి: గ్రీన్ యాపిల్స్‌లో కాల్షియం మంచి మొత్తంలో ఉన్న కారణంగా ఎముకల ఆరోగ్యానికి కాపాడుతుంది. ఎముకలు బలహీనత బాధపడేవారు ప్రతిరోజూ గ్రీన్ యాపిల్ తినవచ్చు.

కాలేయాన్ని బలోపేతం చేస్తాయి: గ్రీన్ యాపిల్స్‌లో ఉండే పోషకాలు కాలేయాన్ని బలోపేతం చేయడానికి సహాయపడతాయి. గ్రీన్ యాపిల్‌లో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ వల్ల జీర్ణక్రియకు మేలు చేస్తాయి.

జీర్ణక్రియలో ప్రయోజనకరంగా ఉంటుంది: గ్రీన్ యాపిల్ జీర్ణక్రియకు చాలా మంచిది. ఇందులో ఉండే ఫైబర్ జీర్ణక్రియకు చాలా మేలు చేస్తుంది. గ్రీన్ యాపిల్ తినడం వల్ల జీవక్రియ మెరుగుపడుతుంది.

బరువు తగ్గవచ్చు: గ్రీన్ యాపిల్స్‌లో ఖనిజాలు, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండడం వల్ల జీవక్రియ రేటు పెరుగుతుంది. గ్రీన్ యాపిల్ రోజూ తింటే బరువు తగ్గవచ్చు.

కంటి చూపును పెంచుతాయి: గ్రీన్ యాపిల్‌లో విటమిన్ ఎ ఎక్కువ పరిమాణంలో ఉంటుంది. ఇది కళ్లకు మేలు చేయడంలో ఉపయోగపడుతుంది. ఆపిల్ కంటి చూపును పెంచడంలో ప్రభావవంతంగా ఉంటుందని పేర్కొంటున్నారు వైద్యులు.

ఊపిరితిత్తులకు మేలు చేస్తాయి: గ్రీన్ యాపిల్ వినియోగం ఊపిరితిత్తులకు మేలు చేస్తుంది. దీన్ని తినడం వల్ల ఊపిరితిత్తుల పని తీరును బలోపేతం చేసి శ్వాస సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

పుట్టగొడుగులతో మధుమేహాన్ని నివారించవచ్చా?

మారుతున్న జీవనశైలి వల్ల ప్రజలు అనేక సమస్యల బారిన పడుతున్నారు. రక్తపోటు, థైరాయిడ్, మధుమేహం వంటి సమస్యలు నేటి కాలంలో సర్వసాధారణమైపోయాయి. మధుమేహం అటువంటి వ్యాధి, దీనిలో అనేక ఆహార పదార్థాలను నివారించమని సలహా ఇస్తారు. డయాబెటిక్ రోగులకు రక్తంలో చక్కెర స్థాయిలను పెంచే ఆహారాన్ని తినకూడదని వైద్యులు సూచిస్తున్నారు. దీనివల్ల మధుమేహం సమస్య పెరుగుతుంది. అందుకే చాలా మంది మధుమేహ వ్యాధిగ్రస్తులు తమ ఆహార పదార్థాల విషయంలో అయోమయంలో ఉంటారు. ఎలాంటి ఆహారం ఎంచుకోవాలో అర్థం కాదు.

డయాబెటిక్ రోగులు వారి ఆహారంలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న ఆహారాన్ని చేర్చుకోవాలి. ఇటువంటి ఆహారాలు రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడతాయి. డయాబెటిక్ రోగులకు పుట్టగొడుగుల వినియోగం సరైనదా కాదా అనేది ఇప్పుడు ప్రశ్న.

డయాబెటిస్‌ను నివారించడానికి మరియు నియంత్రించడానికి పుట్టగొడుగులు ఉత్తమమైన ఆహారాలలో ఒకటి. అవును, పుట్టగొడుగులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మధుమేహాన్ని నివారించవచ్చు మరియు బరువు నియంత్రణ, జీర్ణక్రియ, గుండె సమస్యలతో సహా అనేక ఆరోగ్య పరిస్థితులకు పుట్టగొడుగులు మాత్రమే పరిష్కారం.

పుట్టగొడుగులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఆరోగ్యకరమైన శరీరానికి మేలు చేసే ఇలాంటి అనేక అంశాలు ఇందులో ఉన్నాయి. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రయోజనకరంగా ఉందా లేదా? మా నిపుణుల అభిప్రాయం ప్రకారం, డయాబెటిక్ రోగులకు పుట్టగొడుగులు ప్రయోజనకరంగా ఉంటాయి. పుట్టగొడుగులు స్టార్చ్ లేనివి, ఇది రక్తంలో చక్కెర రోగులకు మంచిది. ఇది కాకుండా, ఫైబర్ ఇందులో కరుగుతుంది, ఇది మధుమేహ రోగులకు చాలా మంచిది.

అధిక పోషక విలువ పుట్టగొడుగులు వాటి గొప్ప పోషకాహార ప్రొఫైల్ కారణంగా చాలా ఆరోగ్యకరమైనవి. పుట్టగొడుగులలో 90% నీరు ఉంటుంది, ఇది బరువు తగ్గడానికి మరియు కేలరీల నియంత్రణకు గొప్పది. ఇంకా, పుట్టగొడుగులు తక్కువ కొవ్వు, అధిక ప్రోటీన్ మరియు పోషకాలు అధికంగా ఉండే ఆహారం.

తక్కువ గ్లైసెమిక్ సూచిక పుట్టగొడుగులు తక్కువ GIని కలిగి ఉంటాయి అంటే అవి రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి. మధుమేహం కోసం ఆహారాన్ని ప్లాన్ చేస్తున్నప్పుడు, తక్కువ GI ఆహారాలు ఉంచబడతాయి ఎందుకంటే కార్బోహైడ్రేట్లు రక్తంలో చక్కెరకు చెడ్డవి. పుట్టగొడుగులను తింటే పొట్ట ఎక్కువసేపు నిండుగా ఉంటుంది.

గుండెకు మంచిది గుర్తుంచుకోండి, మీరు డయాబెటిక్ అయితే, మీకు గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. పుట్టగొడుగులలో కేలరీలు, కార్బోహైడ్రేట్లు మరియు కొవ్వు తక్కువగా ఉండటం వల్ల గుండెకు మేలు చేస్తుంది. ఇది శరీరంలో కొవ్వు పేరుకుపోవడాన్ని అనుమతించదు, ఇది చివరికి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అదనంగా, పుట్టగొడుగులు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉన్నాయని చెబుతారు. పుట్టగొడుగులు రక్తంలో చక్కెరను బాగా గ్రహించేలా చేస్తాయి, ఇది ఇన్సులిన్ నిరోధకతను కలుపుతుంది. మీ రోజువారీ ఆహారంలో పుట్టగొడుగులను చేర్చుకోవడం వల్ల మధుమేహం లేని వారిలో మధుమేహం వచ్చే ప్రమాదాన్ని కూడా తగ్గించవచ్చు.

బరువు నిర్వహణ స్నాక్‌కాయం మరియు మధుమేహం పరస్పర సంబంధం కలిగి ఉండటం వల్ల మధుమేహ

వ్యాధిగ్రస్తులు బరువు పెరిగే అవకాశం ఉంది. మీకు ఒకటి ఉన్నప్పటికీ, మీకు మరొక సమస్య ఉండదచ్చు. అందువల్ల, మధుమేహం నివారణ మరియు నిర్వహణకు బరువు నిర్వహణ చాలా ముఖ్యం. పుట్టగొడుగులలో కేలరీలు మరియు కొవ్వు తక్కువగా ఉంటాయి కానీ ప్రోటీన్ మరియు ఫైబర్ అధికంగా ఉంటాయి. పుట్టగొడుగులను తినడం వల్ల రోజంతా మీ శక్తి స్థాయిలను పెంచుకోవచ్చు.

జీర్ణక్రియ సమస్యను తగ్గిస్తుంది పుట్టగొడుగులు జీర్ణక్రియ రుగ్మతలు మరియు అధిక రక్తపోటు ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి. ఇది అదనపు కొవ్వును కాల్చడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది. పుట్టగొడుగుల వినియోగం మధుమేహంతో సంబంధం ఉన్న అనేక ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. క్రమరహిత రక్తంలో చక్కెర స్థాయిలు సమస్యాత్మకంగా ఉంటాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడటానికి సరైన ఆహారాన్ని తినడం చాలా ముఖ్యం. వివరగా మధుమేహాన్ని క్రమం తప్పకుండా పర్యవేక్షించడం మరియు నియంత్రణలో ఉంచుకోవడం అవసరం.

రక్తాన్ని శుద్ధి చేసే గోంగూర పచ్చడి

గోంగూరలో ఐరన్, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఈ గోంగూర తీసుకుంటే జీర్ణ సమస్యలకు చెక్ పెట్టవచ్చు. దగ్గు, ఆయాసం తుమ్ములతో ఇబ్బంది పడేవారు గోంగూరను ఏదోవిధంగా అంటే ఆహారంగానో లేక ఔషధంగానో పుచ్చుకుంటే స్వస్థత చిక్కుతుంది.

రేపేటికి రాత్రిపూట సరిగా చూపు కనపడక పోవటం అనే నేత్ర రోగం లేదా దృష్టిదోషంతో బాధపడేవారు భోజనంలో ఆకుకూరగానో, పచ్చడిగానో, ఊరగాయగానో గోంగూర వాడితే కొంతమేరకు మంచి ఫలితం ఉంటుంది. అలాగే గోంగూర రక్తాన్ని శుద్ధి చేస్తుంది. గోంగూరను తరచూ ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల మన శరీరానికి ఎన్నో రకాల విటమిన్స్, మినరల్స్ అందుతాయి. గోంగూరను తరచూ ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల రక్తహీనత సమస్య నుండి బయటపడవచ్చు.

గోంగూర పచ్చడికి కావలసిన పదార్థాలు

గోంగూర - 2 కప్పులు, ధనియాలు - 1/2 టేబుల్ స్పూన్, కారం - 1/2 టేబుల్ స్పూన్, నూనె, ఉప్పు - తగినంత, ఆవాలు - 1/4 టేబుల్ స్పూన్.

తయారీ విధానం: శుభ్రం చేసుకున్న గోంగూరను కడాయి వేడయ్యాక అర టేబుల్ స్పూన్ నూనె వేసి నూనె వేడయ్యాక అందులో వేయాలి. అందులోనే ధనియాలు, కారం సరిపడా ఎండుమిర్చి, పచ్చిమిర్చి వేసుకోవాలి. బాగా వేగాక మిక్సీలో పచ్చడిలా గ్రైండ్ చేసుకోవాలి. ఈ పచ్చడికి మళ్లీ పోపు పెట్టి వేడి వేడి అన్నంలోకి తీసుకుంటే బేస్ట్ అదిరిపోతుంది.

విశాఖ శారదాపీఠంలో వసంత పంచమి వేడుకలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వసంత పంచమి సందర్భంగా బుధవారం విశాఖ శారదాపీఠానికి భక్తులు పొటెత్తారు. వందలాది మంది బాల బాలికలకు సామూహికంగా అక్షరాభ్యాసాలు నిర్వహించారు. విద్యార్థులు పెద్దఎత్తున సరస్వతీ పూజల్లో పాల్గొన్నారు. శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసారు. 987 మంది బాల బాలికలకు సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించగా, సరస్వతి పూజల్లో 840 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పరీక్షల సమయం కావడంతో అమ్మవారి పాదాల వెంత పూజలందుకున్న పుస్తకాలు, పెన్నులను విద్యార్థులకు అందించారు. పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులకు విశాఖ శారదాపీఠం తీర్థ ప్రసాదాలను పంపిణీ చేసింది.

రాజుపాలెం శ్రీ సూర్యనారాయణ స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన పీలా

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలోని రాజుపాలెం శ్రీ సూర్యనారాయణ స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ బుధవారం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

దామోదరం సంజీవయ్యకు ఘన నివాళి

విజయనగరం: మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్యకు ఘనంగా నివాళులర్పించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం సంజీవయ్య జయంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సంజీవయ్య చిత్రపటానికి జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డీఆర్ఓ ఎస్డి అనిత పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంజీవయ్య దేశానికి, రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన జీవిత చరిత్రను విద్యార్థులు చదివి వినిపించారు. కర్నూలు జిల్లాలో ఫిబ్రవరి 14, 1921లో జన్మించిన సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండో ముఖ్యమంత్రిగా, తొలి దళిత ముఖ్యమంత్రిగా తన 39 సంవత్సరాల అతి చిన్న వయసులోనే సేవలందించారని పేర్కొన్నారు. ఆయన ఎపసిసి అధ్యక్షులుగా రెండుసార్లు పనిచేయడమే కాకుండా, కేంద్ర మంత్రిగా, రాష్ట్ర మంత్రిగా కూడా విశిష్ట సేవలను అందించారని చెప్పారు. నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన దామోదరం సంజీవయ్య, నిరాడంబరతకు మారుపేరుగా నిజాయితీకి నిలువుటద్దంగా నిలిచి, అందరికీ ఆదర్శప్రాయులయ్యారని పేర్కొన్నారు.

జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆశాఖ డిప్యూటీ డైరెక్టర్ రామానందం, డిఆర్డిఏ పిడి ఎ.కళ్యాణ చక్రవర్తి, మెప్మా పిడి సుధాకర రావు, పశు సంవర్ధకశాఖ జెడి డాక్టర్ విశ్వేశ్వరరావు, ఎపిఎంఐపి పిడి లక్ష్మీనారాయణ, హౌసింగ్ పిడి శ్రీనివాస రావు, సాంఘిక సంక్షేమశాఖతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో వంశీకృష్ణ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): తిరుమలలో శ్రీవారిని జనసేన విశాఖ నగర అధ్యక్షులు, ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్, తన కుమారుడు సందీప్‌తో కలిసి స్వామివారి దర్శించుకున్నారు. అనంతరం రంగ నాయకుల మండపంలో వేద పండితులు వారికి వేదా శీర్వచనం చేసి తీర్థ ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో పలువురు అభిమానులు, భక్తులు పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పొరాటాలపై ఉక్కు పాదం మోపుతున్న ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 16న జరిగే సమ్మెను జయప్రదం చేయండి అని స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె.అయోధ్య రామ్ పిలుపునిచ్చారు. సమ్మె ప్రాధాన్యతను వివరిస్తూ స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో స్టీల్ వర్కర్ ను నేడు ప్లాంట్ లోని స్టార్ జంక్షన్ వద్ద విడుదల చేశారు.

ఈ సందర్భంగా జె.అయోధ్యరామ్ మాట్లాడుతూ నేడు రైతులు తమ పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇమ్మని గడచిన రెండు సంవత్సరాలుగా వేచి ఉన్నప్పటికీ ప్రభుత్వం మొండిగా వ్యవహరించడానికి ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రభుత్వ విధానాలతో విసిగి చెందిన రైతులు చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపడితే తీవ్ర నిర్బంధాన్ని ఉపయోగించి వారిని అణిచివేయాలని చూడడం దుర్మార్గమని ఆయన అన్నారు. పొరాటాలను అహ్వానం చేస్తూ కమిటీ వేసి చర్చిస్తామని చెప్పడం వల్ల ప్రభుత్వంపై నమ్మకం కోల్పోయిన రైతులు ఉద్యమానికి దిగారని ఆయన వివరించారు. ఈ ఉద్యమంలో కార్మిక కర్షక మైత్రిని ప్రతిబింబించే విధంగా సమ్మె ద్వారా ప్రభుత్వ విధానాలపై పొరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

స్టీల్ సిఐటియు అధ్యక్షులు నైటి దాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి కార్మిక సమన్యలను కార్మిక సంఘాలతో చర్చించడానికి గడచిన ఐదు సంవత్సరాల కాలం సరిపోలేదని ఆయన ఎద్దేవా చేశారు. బిజెపి ప్రభుత్వానికి కార్మిక సమస్యల కంటే పెట్టుబడిదారులకు ఎలా ఈ ప్రభుత్వ రంగ పరిశ్రమలను అప్పజెప్పడం మీదే దృష్టి ఉందని ఆయన తీవ్రంగా విమర్శించారు. గడచిన మూడు సంవత్సరాలుగా విశాఖ స్టీల్ ప్లాంట్ 100% వ్యూహాత్మక అమ్మకానికి వ్యతిరేకంగా పొరాడుతున్న కేంద్ర ప్రభుత్వంలో చలనం లేదని ఆయన వివరించారు. ఇదే సమయంలో కార్మికుల హక్కుగా ఉన్న మూతన వేతనాలు అమలు చేయకుండా స్థానిక యాజమాన్యం వ్యవహరించడానికి ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. ఈ సమ్మె ద్వారా మనలను మనం కాపాడుకోవడం మన హక్కులను రక్షించుకోవడం కోసం జరుగుతోందని, దీనిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో స్టీల్ సిఐటియు ప్రతినిధులు పి.శ్రీనివాసరాజు, బి అప్పా రావు, కృష్ణమూర్తి, వి.మహేష్, శ్రీనివాస రెడ్డి, డి. సత్యనారాయణ, దుర్గాప్రసాద్, వెదివి పూర్ణచంద్ర రావు, మధు, మురళి తదితరులతో పాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు మరియు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ ఎన్నికలలో వైసిపికి గోరి కట్టబోతున్నారు : జగన్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వైసీపీ ఎంపీ వైవి సుబ్బారెడ్డి తెలంగాణ రాజధాని హైదరాబాద్ ను కొంత కాలం ఆంధ్రప్రదేశ్ రాజధానిగా కొనసాగించాలని కోరడం విద్దురంగా ఉందని కాంగ్రెస్ నాయకులు జగన్ మురారి ఒక ప్రకటనలో ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉండగా అమరావతికి జై కొట్టి, 2019లో అధికారం చేపట్టాక అమరావతిని చంపి గత ప్రభుత్వం రాజధానినిలో ఖర్చు చేసిన వేల కోట్ల పనులను నిర్వీర్యం చేసి 3 రాజధానుల ప్రతిపాదన వైసీపీ ప్రభుత్వం తెర మీదకు తీసుకువచ్చింది దేశంలో ఎక్కడ లేని విధానమని, చిన్న రాష్ట్రానికి మూడు రాజధానులు అవసరమా అని ప్రతిపక్షాలు విమర్శలు చేసిన వెనక్కి తగ్గని వైసీపీ ప్రభుత్వం, తరువాత హైకోర్టులో వెనక్కి తీసుకుంటునట్లు వెల్లడించారు. మూడు రాజధానుల విషయంలో వైసీపీ ప్రభుత్వం వద్ద నిర్దిష్టమైన ప్రణాళిక లేదని, ఉంటే ఈ 5 సంవత్సరాలలో 3 రాజధానుల నిర్మాణం పూర్తి అయిపోయేదని, రాజకీయ ప్రయోజనాల కోసం మూడు ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడానికే తప్ప నిజానికి రాష్ట్రాభివృద్ధి వైసీపీ ప్రభుత్వ ఆకాంక్ష కాదని ఆయన అన్నారు. మూడు రాజధానులు పూర్తి చేయడంలో విఫలమైన వైసీపీ బి ఆర్ ఎస్ అధినేత కేసీఆర్ దర్శకత్వంలో కొత్త నినాదం ఎత్తుకుంటోందని, తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టడం ద్వారా రెండు ప్రాంతాలలో బి ఆర్ ఎస్, వైసీపీ లబ్ధి పొందాలనుకుంటున్నాయని, ప్రజలు ఇంక వైసీపీ మాటలు నమ్మే పరిస్థితి లేదని, ఈ ఎన్నికలలో వైసీపీకి గోరి కట్టబోతున్నారని జగన్ మురారి జోస్యం చెప్పారు.

బాలీవుడ్ బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ గదర్ 2 వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ఈ ఆదివారం సాయంత్రం 5:30 గంటలకుమీ జీ తెలుగులో!

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): తెలుగు ఎంటర్టైన్మెంట్ ఇండస్ట్రీలో అత్యంత ఆదరణ పొందినవాళ్లలో ఒకడైన జీ తెలుగు తన ప్రేక్షకులను అలరించేందుకు అందివచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగ చేసుకుంటోంది. వారం వారం సరికొత్త సినిమాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు మరో బ్లాక్‌బస్టర్ హిట్టు ఈ ఆదివారం కానుకగా అందించనుంది. 2023లో బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించిన గదర్2ని వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా తెలుగులో ప్రసారం చేయనుంది. ఎమోషనల్ ఎంటర్టైనర్ గదర్ 2, ఫిబ్రవరి 18 ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు, మీ జీ తెలుగులో! తెలుగు ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తున్న గదర్ 2 సినిమాను తెలుగు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ప్రసారం చేయనుంది. అనిల్ శర్మ దర్శకత్వంలో 2001లో వచ్చిన బ్లాక్ బస్టర్ 'గదర్: ఏక్ ప్రేమ్ కథ'కు సీక్వెల్లా ఈ సినిమా తెరకెక్కింది. బాలీవుడ్ స్టార్‌కాస్ట్ సన్నీ డియోల్, అమీషా పటేల్, ఉత్కర్ష్ శర్మ నటించిన ఈ చిత్రం 1971 ఇండో-పాకిస్తాన్ యుద్ధంలో తారా సింగ్ (సన్నీ డియోల్) ప్రయాణమే ప్రధాన ఇతివృత్తంగా తెరకెక్కింది. జైలులో ఉన్న తన కుమారుడు చరణ్‌జీత్‌సింగ్ (ఉత్కర్ష్ శర్మ) ను రక్షించడానికి పాకిస్తాన్ నుంచి తిరిగివచ్చిన తారా సింగ్‌ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొన్నాడు అనేది ఈ సినిమా కథ.థియేట్రికల్ రిలీజ్తర్వాత ఫిబ్రవరి 18న సాయంత్రం 5:30 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానున్న 'గదర్ 2' ప్రేక్షకులకు అదిరిపోయే వినోదాన్ని పంచడానికి సిద్ధమైంది.కాబట్టి,తెలుగు ప్రీమియర్గా ప్రసారం కానున్నబాలీవుడ్ బ్లాక్ బస్టర్ సినిమా గదర్ 2ని జీ తెలుగు వేదికగా ఈ వారాంతంలో మీరూ మిస్సవకుండా వీక్షించండి!

శివాజీ ఆరోపణలు అవాస్తవం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సెంచరీ క్లబ్ మీద మాజీ సభ్యుడు శివాజీ, వెంకట రమణ చేసినవారోపణలు అన్నీ అవాస్తవాలు అని క్లబ్ ప్రతినిధి దిలీప్ కుమార్ పేర్కొన్నారు. ఆయన మహా రాణి పేటలో గల సెంచరీ క్లబ్ లో బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. సస్పెండ్ అయిన శివాజీ క్లబ్ పరువు ప్రతిష్ట దెబ్బ తీసేలా తప్పుడు ఆరోపణలు చేశారు. సెంచరీ క్లబ్ 1934లో ఏర్పాటు చేశారు. క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఇక్కడ టెన్నిస్, షటిల్ వంటి గేమ్స్ ఆడే సదుపాయం ఉంది. శివాజీతో తమ క్లబ్ రాజీ ఎప్పుడు చేయలేదు. 1200 మంది సభ్యులు తమ క్లబ్‌కి దేశంలోని పలు క్లబ్‌లకు అనుబంధం ఉంది.

అన్ని వర్గాల సభ్యులు ఉన్నారు. తాము క్లబ్‌లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం లేదు అని ఆయన స్పష్టం చేశారు. క్లబ్‌లో శివాజి ఏనాడూ టెన్నిస్ ఆడ లేదు. తాము చారిత్రాత్మక క్లబ్ ప్రతిష్ట నిలబెట్టుకునేలా కృషి చేస్తున్నాము అన్నారు. ఇక్కడి బార్‌కు ప్రభుత్వ లైసెన్స్ ఉంది. క్లబ్‌లో కొందరికి గౌరవ సభ్యత్వం ఇవ్వడం అనవాయితీగా వస్తోంది అని స్పష్టం చేశారు.

క్రీడాకారులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు సభ్యత్వం కలిగి ఉన్నారు.

సభ్యత్వ రుసుము రూ.4 లక్షలకు తగ్గించాము అన్నారు.

మంత్రి అమర్నాథ్ తమ క్లబ్‌లో శంఖుస్థాపన కోసం వచ్చారు, ఉచిత సభ్యత్వం ఇచ్చాము. శివాజి మానసిక సమస్యతో బాధపడుతున్నట్లు ఆయన ఆరోపించారు. క్లబ్ వివాదాల్లో కులం, రాజకీయ ముద్ర వేయొద్దు అని కోరారు. క్లబ్‌లో పలు క్రీడా టోర్నమెంట్లు నిర్వహిస్తున్నాం అని గుర్తు చేశారు.

మీడియా సమావేశంలో సెంచరీ క్లబ్ అధ్యక్షుడు వై. దుర్గా ప్రసాద్, కార్యదర్శి జవహర్ లాల్, ఉపాధ్యక్షుడు పి. వెంకట్ రాజు, సభ్యులు మనోహర్, అనిల్ బాబు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ సంక్షేమ అధికారిగా బాధ్యతలు చేపట్టిన శామ్యూల్ జాన్

విజయనగరం: జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిగా రుద్రపాటి శామ్యూల్ జాన్ బుధవారం తమ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. పార్వతీపురం - మన్యం, శ్రీకాకుళం జిల్లాలకు కూడా ఆయన మైనారిటీ సంక్షేమ అధికారిగా వ్యవహరిస్తారు. మన్యం జిల్లాలో స్టేట్ ఆడిట్ విభాగంలో అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్‌గా ఇటీవలి కాలం వరకు పనిచేసిన శామ్యూల్ జాన్ చేసుకున్న అభ్యర్థన మేరకు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిగా నియమిస్తూ ఆ శాఖ కార్యదర్శి ఏ.ఎం.డి. ఇంతియాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. మైనారిటీ సంక్షేమ అధికారిగా బాధ్యతలు చేపట్టిన శామ్యూల్ జాన్‌ను ఆ శాఖ సిబ్బంది, పలువురు మైనారిటీ ప్రముఖులు అభినందించారు.

ఎమ్మెల్యే జోగారావు చేతుల మీదుగా ఘనంగా ప్రారంభమైన కొత్తవలస బస్ స్టాండ్లో నూతన బస్ షెల్టర్

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): లైన్స్ క్లబ్ దాతల సహకారంతో నిర్మితమైన బస్ షెల్టర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మరో ముఖ్య అతిథులు హాజరైన పాడేరు ఎమ్మెల్యే కొత్తగుల్లి భాగ్యలక్ష్మి పార్వతీపురం పురపాలక సంఘం కొత్తవలస ప్రధాన రహదారిలో గల బస్టాండ్ వద్ద లైన్స్ క్లబ్ సభ్యులు ఎల్.ఎన్. మధా కృష్ణ వారి తల్లిదండ్రులు కీర్తిశేషులు మాదా గంగరాజు, సోమరాజు జ్ఞాపకార్థం ప్రయాణికుల సౌకర్యార్థం కోరి నూతనంగా ఏర్పాటు చేసిన బస్ షెల్టర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు అలజంగి జోగారావు, పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పాల్గొని తమ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభం చేసి ప్రజలకు అంకితం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కోశాధికారి మరియు ఇతర సభ్యులతో పాటు వైసిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వాడబలిజ కులస్తులకు సీట్లివ్వండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మత్స్యకార వాడ బలిజ కులస్తులకి 2024లో ఎమ్మెల్యే సీట్స్ ఇవ్వాలని కోరుతూ పిజెఎఫ్ ప్రెసిడెన్సీల ఉత్తరాంధ్ర మత్స్యకార ఐక్య వేదిక ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది. ఈ ప్రెస్ మీట్‌లో ఉత్తరాంధ్ర మత్స్యకార ఐక్యవేదిక ముఖ్య ప్రతినిధి మాద మహేష్ మాట్లాడుతూ వాడబలిజ కులస్తులు అధికంగా వున్న విశాఖ దక్షిణ నియోజకవర్గంలో మరియు పలాస నియోజకవర్గం మరియు ఎక్కడ అయితే వాడబలిజ మత్స్యకారుల జనాభా అధికంగా ఉన్నారో అన్నిటిలో అన్ని రాజకీయపార్టీలు వాడబలిజ మత్స్యకారులకి ఎమ్మెల్యే సీట్స్ ఇస్తే వాడబలిజ కులస్తులని గెలిపిస్తామని అన్నారు. మరొక ఉత్తరాంధ్ర మత్స్యకార ప్రతినిధి ఉమ్మిడి అప్పారావు మాట్లాడుతూ మత్స్యకారులకు ఆదరించని రాజకీయ పార్టీలకి వాడబలిజ కులస్తుల మద్దతు ఉండదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర మత్స్యకార ముఖ్య ప్రతినిధులు కందుల పైడి రాజు మరియు గరికిన అప్పలరాజు పాల్గొన్నారు.

లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ నిర్మాణానికి రూ.60 లక్షల నిధులు మంజూరు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర అభ్యర్థన మేరకు ముంచంగిపుట్టు మండలం ఎనుగురాయి పంచాయతీ సెల్లుమ్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి వర్యులు, దేవాదాయ శాఖ మాత్యులు కొట్టు సత్యనారాయణ మంగళవారం నిధులు మంజూరు చేశారు. మంత్రివర్యులు సత్యనారాయణ విశాఖపట్నం వచ్చిన సేపథ్యంలో ఆయనను రాడిసన్ బ్లూ హోటల్లో సుభద్ర మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శ్రీశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ సేపథ్యంలో దానికి ఆయన వెంటనే స్పందించి రూ. 60 లక్షల నిధులను విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రివర్యులకు సుభద్ర ధన్యవాదాలు తెలిపారు. అవకాశం ఉంటే తమ తమ గిరిజన ప్రాంతంలో పర్యటించాలని మంత్రివర్యులని చైర్ పర్సన్ కోరారు.

సల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరైన మున్సిపల్ కార్మికులు

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): గతంలో రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిన డిమాండ్లకు సంబంధించిన జీఒ లను వెంటనే విడుదల చేయాలని ఎపిటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి గనిశెట్టి ఏసుదాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మున్సిపల్ పెదరేషన్ పిలుపు మేరకు సల్ల బ్యాడ్జీలు పెట్టుకుని విధులకు హాజరయ్యారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, యూనియన్ల మధ్య ఒప్పందం మేరకు 15 వేలతో పాటుగా రూ.6 వేలు హెల్త్ అలవెన్సులు కలిపి రూ.21 వేలు వేతనం జీఒ, ఇతరత్రా ఆమోదించిన జీఒ లు తక్షణమే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రాజ శ్యామలా అలంకరణలో దర్శనం ఇచ్చిన కనకదుర్గమ్మ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి గవరపాలెం శతకం పట్టు శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో బుధవారం మాఘ మాస పంచమి సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు బోగారపు వెంకట రమణ (బాబు) ఆధ్వర్యంలో అమ్మవారిని శ్రీ రాజ శ్యామలా దేవిగా అలంకరణ చేశారు. కనక దుర్గ అమ్మవారికి ఉదయం ప్రత్యేక పూజలు, కుంకుమ అర్చనలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఆలయ చైర్మన్ కర్రి నన్నాస్ నాయుడు, ఆలయ నిర్వాహకులు కాండ్రేగుల నాయుడు, పాలిమేర శ్రీను, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నూతన డివిజి విశాల్ గున్నిని మర్యాదపూర్వకంగా కలిసిన ఏస్పీలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం రేంజ్ పరిధిలోని ఎస్పీలు, అదనపు ఏఎస్పీలు విశాల్ గున్ని ని కైలాసగిరి పోలీస్ గెస్ట్ హౌస్ వద్ద మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అల్లూరి సీతారామరాజు జిల్లా, మన్యం పార్వతీపురం జిల్లాల సంబంధించిన అధికారులతో సమావేశమయ్యారు. జిల్లాలలో శాంతి భద్రతలు మరియు కమ్యూనిటీ పోలీసింగ్ తదితర విషయాలపై వారితో దీజి చర్చించారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో ముందస్తు భద్రతాపరమైన చర్యల్లో భాగంగా చెక్ పోస్ట్ ల వద్ద చేస్తున్న తనిఖీలు నిర్వహించాలని, సమస్యాత్మక ప్రాంతాల్లో ముందస్తు భద్రత చర్యలు చేపట్టాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ జరిగేలా ప్రజాశీకులు సిద్ధం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రాహుల్ మీనా ఐపీఎస్ (చింతూరు సబ్ డివిజన్) పి.సత్యనారాయణ రావు, (అనకాపల్లి), ప్రేమ్ కాజల్ (శ్రీకాకుళం), ఏఎస్పీలు కే.ధీరజ్ ఐపీఎస్, (రంపచోడవరం), జగదీష్ ఆడపల్లి ఐపీఎస్ (పాడేరు), సునీల్ షరాన్ ఐపీఎస్ (పార్వతీపురం), ఇతర అధికారులు పాల్గొన్నారు.

సుబ్బారెడ్డికి గంట్ల శుభాకాంక్షలు

రాజ్యసభ కేటాయించడంపై హర్షం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర జిల్లాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్, ఆ పార్టీ అగ్రనేత వై.వి.సుబ్బారెడ్డిని సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు, విశాఖ అంతర్జాతీయ విమానా శ్రయం సలహా మండలి సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు ఘనంగా సత్కరించారు. ఈ మేరకు విశాఖ విచ్చేసిన సుబ్బారెడ్డిని బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువతో అభినందించారు. సింహాచలం దేవస్థానంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను గంట్ల శ్రీనుబాబు సుబ్బారెడ్డికి తెలియజేశారు. ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్ చార్జిగా తన పంతు సేవలందించడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి సుబ్బారెడ్డి తనదైన శైలిలో కృషి చేశారని ఈ సందర్భంగా శ్రీనుబాబు కొనియాడారు. గతంలో పార్లమెంట్ సభ్యులుగా సేవలం దించిన సుబ్బారెడ్డిని మరోసారి రాజ్యసభకు పంపించడం ఎంతో హర్షణీయమని శ్రీనుబాబు చెప్పారు.

ఇంటి వద్దకే అత్యున్నత వైద్య సేవలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పేద, మధ్య తరగతి వర్గాలకు నాణ్యమైన, అత్యున్నత స్థాయి వైద్య సేవలను ఇంటి వద్దకు అందుబాటులోకి తీసుకువచ్చారని అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ ఫీశెట్టి వెంకట సత్యవతి పేర్కొన్నారు. 82 వ వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత జానకి రామరాజు ఆధ్వర్యంలో 82వ వార్డు 4వ సచివాలయం ఉడ్ పేట పాఠశాల ప్రాంగణం లో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని బుధవారం ఆమె ప్రారంభించారు .ఈ సందర్భంగా ఎంపీ సత్యవతమ్మ మాట్లాడుతూ శిబిరంలో వైద్య నిపుణులు అందరికీ ఉచితంగా పరీక్షలు చేసి, మందులను అందజేస్తున్నారన్నారు. శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 82వ వార్డ్ కార్పొరేటర్ సునీత మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో పేదలను అన్ని విధాలుగా ఆదుకోవడమే లక్ష్యంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు మాట్లాడుతూ అన్ని సంక్షేమ పథకాలు పేదలందరికీ సక్రమంగా అందాలంటే ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని మరోసారి ఎన్నుకోవల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాల అమలు చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ కాండ్రేగుల విష్ణుమూర్తి, జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జాజుల రమేష్, 84 వార్డు ఇన్చార్జ్ కోరుకొండ రాఘవ, డాక్టర్ లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పలక సత్యనారాయణ, బుద్ధ భాస్కర్ రావు, యువజన అధ్యక్షుడు ఉగ్గిన అప్పారావు, కరుకుండి కన్నా యాదవ్, నాగులపల్లి వీరాజు, కూంద్రపు సత్తిబాబు, గొరిపతి మాస్టారు, కోన ఉమా, సకురు చంద్రం, చవితిని నూకరాజు, చింతారాంజి, రేబాక స్వామి, పేళారి కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా డాక్టర్ సత్యవతి శిబిరంలోని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షల రిపోర్టులు పంపిణీ చేశారు.

ఇనోదయ హాస్పిటల్‌లో అరుదైన 'స్కైగ్లాస్' కొలంజియోస్కోపి విజయవంతం

కాకినాడ, (విశాఖ సమాచారమ్): గత కొద్దికాలంగా కడుపు నొప్పి మరియు కామెర్లతో బాధపడుతున్న ప్రతాపనగరకు చెందిన 59 సం॥ల వ్యక్తికి స్థానిక నాగమల్లితోట జంక్షన్‌లో గల ఇనోదయ హాస్పిటల్‌లో అడ్వాన్స్‌డ్ కొలంజియోస్కోపి విజయవంతంగా నిర్వహించారు. ఇతనికి పరీక్షలు నిర్వహించగా పసరు నాళం (జడిణ)లో 4సెం.మీ రాయి ఉందని గుర్తించి అడ్వాన్స్‌డ్ స్కైగ్లాస్ కొలంజియో స్కోపి మరియు ERCP స్కోపి, EHL పద్ధతి ద్వారా ఆ రాయిని మెడికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డా॥ అరుణ్ కర్యంపూడి మరియు సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డా॥ గొడవర్తి రామ్మోహన్ నయుక్తంగా తొలగించారు. సాధారణంగా ఈ విధంగా బాధపడుతున్న వ్యక్తులకు సర్జరీ ద్వారా దీనిని తొలగిస్తారు, కానీ అడ్వాన్స్‌డ్ స్కైగ్లాస్ కొలంజియోస్కోపి ద్వారా దీనిని తొలగించి ఈ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తిని 24 గంటల లోపే తిరిగి ఇంటికిరి పంపించడం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా హాస్పిటల్ డైరెక్టర్ డా॥ గొడవర్తి రామ్మోహన్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా మెట్రోనగరాలకు వెళ్ళనవసరం లేకుండా అత్యాధునిక పరికరాలు, అధునాతన విధానాలతో అడ్వాన్స్‌డ్ ERCP స్కోపి మరియు POEMని ఇనోదయ హాస్పిటల్‌లో అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు.

మతిస్థిమిత్వం కోల్పోయిన జగన్ సర్కార్

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): మూడు రాజధానులు అన్నారు, విశాఖ పరిపాలనా రాజధాని అన్నారు, ఇదిగో పని చేస్తున్నాం అదిగో వచ్చేస్తున్నాం అన్నారు. అవన్నీ కాదు ఇప్పుడు హైదరాబాద్ ఉమ్మడి రాజధాని కావాలట. ఈ బడ్జెట్ కాలంలో జగన్ సర్కార్ ట్విస్టులకు కొదవే లేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు.

రెండేళ్లు హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా ఉంచాలని కేంద్రాన్ని కోరుతామని వైసీ సుబ్బారెడ్డి ప్రకటనపై గంటా నూకరాజు స్పందించారు. మతి స్థిమితం కోల్పోయి, కుడితిలో పడ్డ ఎలుకలా వైకాపా నాయకుల ప్రకటనలు ఉన్నాయని అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన వారం రోజులకే మూడు రాజధానులు కడతామని దించికొట్టిన వాగ్దానాల మాటలు నేడు ఏమయ్యాయని అన్నారు. అమరావతిని నర్వనాశనం చేసి, మరొక రెండు నెలల్లో ఎన్నికలు ఉన్నాయనగా ఇప్పుడు హైదరాబాద్ కోసం మాట్లాడటం దెయ్యాలు వేదాలు ఒల్లినట్లు ఉందని అన్నారు. ఇప్పటికైనా మీకు రాజధాని కట్టడం చేతకాదని ఒప్పుకున్నారని అన్నారు. భారత రాజ్యాంగంలో కూడా ఒకటే రాజధాని అని ఉంటుందని, కానీ వైకాపా ప్రభుత్వం ఈ మూడు రాజధానుల తగువు ఎక్కడ నుండి పట్టుకొని వచ్చిందో అర్థం కావడం లేదని అన్నారు. కనీసం రాజధానుల మీద పాలించే వారికే అపగాహన లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. తెలంగాణాలో కేసీఆర్ ముఖ్య మంత్రిగా ఉండగా ఒక్క మాటకూడా మాట్లాడలేదని, అదీ కాకుండా రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రాకు రావలసిన ఆస్తులను కేసీఆర్‌కి అప్పనంగా రాసిచ్చేశారని అన్నారు. అంటే తెలంగాణాలో మీకు అనుకూలమైన ప్రభుత్వం ఉంటే ఒకలా వేరే ప్రభుత్వం ఉంటే ఒకలా మీ నిర్ణయాలు ఉంటాయా? అని ప్రశ్నించారు. ఈ బడ్జెట్ కాలంలో యువ తను, మహిళలను, నిరుద్యోగులను అని తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలను ఏ విధంగా మోసం చేసారో తెలుసని అన్నారు. ఇక మీ పరిపాలనచాలని, దిగిపోయే సమయం ఆసన్నమైందని అన్నారు. రాష్ట్ర ప్రజలు అమరావతిని రాజధానిగా కోరుకుంటున్నారని, అది తెలుగుదేశం - జనసేనకే సాధ్యమని గంటా నూకరాజు అన్నారు.

ఈనెల 16న గుడ్ షెఫర్డ్ హైస్కూల్ 46వ వార్షికోత్సవం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ 46వ వార్షికోత్సవం ఈనెల 16న శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు నిర్వ హిస్తున్నట్లు హై స్కూల్ కరస్పాండెంట్ పాల్ తెలిపారు. బుధవారం స్కూల్లో విలేకరుల సమావేశంలో పాల్ మాట్లాడారు. 1978లో తన తండ్రి వినయానంద్ ఈ పాఠశాలను ప్రారంభించారని, తక్కువ ఫీజుతో విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం విద్యను అందించాలనే మంచి ఉద్దేశంతో ఈ పాఠశాలను ప్రారంభించారన్నారు. తమ స్కూల్లో విజయాన్ని అభ్యసిస్తున్న విద్యార్థులు నూటికి నూరు శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించారని, అంతేకాక అనర్హలంగా మాట్లాడగలరని అన్నారు. 46 సంవత్సరాలలో పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు డాక్టర్లుగా ఇంజనీర్లుగా విదేశాల్లో స్థిరపడ్డారన్నారు. పాఠశాల వార్షికోత్సవ సభకు ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి దాడి వీరభద్ర రావు, జిల్లా ఎస్పీ కేపీ మురళీకృష్ణ, బైట్ కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ హాజరవుతారన్నారు. పాఠశాల వార్షికోత్సవంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు విద్యార్థులు విదుకు ఆటంకం లేకుండా పాటలు డాన్సుల్లో శిక్షణ పొందుతున్నారన్నారు. వార్షికోత్సవ సాంస్కృతిక కార్యక్రమాల్లో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు తెల్లదొరలను ఎదిరించిన సంఘటనలను నాటక రూపకంగా విద్యార్థుల ప్రదర్శన ఉంటుందని ఇది హైలెట్‌గా నిలుస్తుందని అన్నారు. 1400 మంది వార్షికోత్సవం తిలకించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని పాల్ తెలిపారు. ఏర్పాట్లన్ని పూర్తి అయ్యాయని అత్యంత ఘనంగా వార్షికోత్సవ వేడుకలను నిర్వహిస్తామని తెలిపారు.

క్యూ కాంప్లెక్స్ ప్రారంభం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి మండలం రాజుపాలెం గ్రామంలో వెలిసిన శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో ఈనెల 16న రథసప్తమి సందర్భంగా బుధవారం ఆలయ అర్చకులు దొడ్డిపట్ల కళ్యాణ్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీ ఉష పద్మిని చాయా సమేత శ్రీ సూర్యనారాయణ స్వామి సామూహిక దంపతులచే కళ్యాణం ఘనంగా జరిగింది. శ్రీ సూర్య భగవాన్ క్యూ కాంప్లెక్స్ దాత, ప్రముఖ బిల్డర్ కాండ్రేగుల నాయుడు దంపతులు, పివి రమణ దంపతులు ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ వైర్మన్ కొణతాల బాబురావు, ఆలయ వైస్ చైర్మన్ కర్రి కోటేశ్వరరావు, (కార్యదర్శి) గొల్లవిల్లి కోటేశ్వరరావు (నేవీ), కోఆప్షన్ గొల్లవిల్లి రామకృష్ణప్రసాద్ (బుజ్జి), గొల్లవిల్లి నర్సింగరావు, బండారు వెంకటరమణ, బండారు రమణ, బండారు ఆదిబాబు, గొల్లవిల్లి చిరంజీవి, గొల్లవిల్లి రామకోటేశ్వర రావు, సిదిరెడ్డి నూకరాజు, అందే బాబురావు, గొల్లవిల్లి వాసు, అందే తరకేశ్వరారావు, గొల్లవిల్లి రవికుమార్, రాంకుమార్, గొల్లవిల్లి రాజు,గొల్లవిల్లి నాగేశ్వరావు (మిల్లు) జగ్గారావు, కర్రి రవికుమార్, మామిడి సూరిబాబు, కరణం కేశవరావు, గొల్లవిల్లి త్రినాథ్, అగ్రహారపు వెంకటదొర, ఏలిశెట్టి ఆదిబాబు పాల్గొన్నారు.

పేదల చెంతకు ఎంపీ ఎంవీవీ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 'పేదల సంక్షేమమే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పని చేస్తోందని విశాఖ తూర్పు నియోజక వర్గ వైసీపీ ఇన్‌చార్జి, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కొనియాడారు. 39వ రోజు కూడా బుధవారం ఆయన తన పాదయాత్ర కొనసాగించారు. సమస్యలు తెలుసుకుంటూ వెళ్తున్న ఆయన పాదయాత్రకు ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు. జీవీఎంసీ 22వ వార్డు శివాజీపాలెం, మంగాపురం కాలనీ, ప్రాంతాల్లో ఆ పార్టీ వైసీపీ ఇన్‌చార్జి పీతల గోవిందుతో కలిసి యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్ ను గెలిపించుకోవాలని ఎంవీవీ కోరారు. అందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలన్నారు. స్థానికుల సమస్యలు తెలుసుకునేందుకు పాదయాత్రగా ఇంటింటికీ వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఎలా ఉందమ్మా మీ ఆరోగ్యం

పాదయాత్రలో భాగంగా ఆ ప్రాంతంలో అనారోగ్యంతో బాధ పడుతున్న ఒమ్మి అప్పారావును ఎంవీవీ పరామర్శించారు. కార్యక్రమంలో పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు, చైర్మన్లు వివిధ అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

16న కార్మిక రైతు సమ్మె జయప్రదం చేయండి : సీఐటీయూ

పరవాడ, (విశాఖ సమాచారమ్): ఈనెల 16న దేశ వ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సిఐటీయు ఆధ్వర్యంలో బుధవారం పరవాడ ఫార్మాసిటీలో విజయభేరి పరిశ్రమ నుండి ఐఓసి వరకుబైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 16న దేశవ్యాప్తంగా కార్మిక రైతు సమ్మెను గ్రామీణ బందును జయప్రదం చేయాలని ఆయన కోరారు. రవాణా కార్మికులకు ఉరితాడు లాంటి బి ఎస్ ఎస్ చట్టాన్ని రద్దు చేయాలని సెక్షన్ 106 లో ఒకటి మరియు రెండు చట్టాలను రద్దు చేయాలని జీవో నెంబర్ 21 పూర్తిగా రద్దు చేయాలని రవాణా రంగ కార్మికులకు నష్టం కలిగించే చట్టాలను ఉపసంహరించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రతి ఘటించాలని ఆయన పిలుపునిచ్చారు మోడీ ప్రభుత్వం వైఫల్యాలపై పోరాడాలన్నారు. ఈనెల 16 దేశవ్యాప్తంగా కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వ కార్మిక ఉద్యోగి వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె అప్పలరాజు, ఎం ముసలి నాయుడు, జి.చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

సమత కళాశాలకు బాల్ బ్యాట్మింటన్ ఉమెన్స్‌లో ద్వితీయస్థానం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఏయూ ఇంటర్ కొలేజియర్ టీమ్ కమ్ సెలక్షన్స్ 2024 గేమ్స్ సమత కళాశాలలో బాల్ బ్యాట్మింటన్ ఉమెన్స్‌లో ద్వితీయ స్థానం వచ్చింది. దీనికి సమత కళాశాల డీన్ డాక్టర్ విజయ్ రవీంద్ర, రవీంద్ర సెక్రటరీ మరియు కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీనివాసరావు, జి.రామకృష్ణ ఫిజికల్ డైరెక్టర్, కాలేజీ అధ్యాపకులు, కాలేజీ యాజమాన్యం అందరూ ఆనందం వ్యక్తపరిచారు.

డ్రైవర్లకు రోడ్డు నిబంధనలపై అవగాహన

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా ఆటో డ్రైవర్ల యూనియన్, టాక్సీ స్టాండ్ డ్రైవర్లకు, సిబ్బందికి, ఇతర వాహనదారులకు స్థానిక ఎన్టీఆర్ స్టేడియం వద్ద బుధవారం రోడ్డు నిబంధనల పట్ల అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్టీవో కేవీ ప్రకాష్, అనకాపల్లి ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. పైడిపి నాయుడు ఆటో డ్రైవర్లు రోడ్డు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని, విద్యార్థులను సురక్షితంగా పాఠశాలలకు చేర్చాలని, తదితర సూచనలను అందజేశారు. ఈ సందర్భంగా రోడ్డు నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తామని వారిచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వెహికల్ ఇన్స్పెక్టర్ మురళీకృష్ణ, ట్రాఫిక్ ఎస్ఐ నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

"స్పర్శ" అవగాహన కార్యక్రమం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బుధవారం డా॥ పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు మరియు డా॥ పూర్ణేంద్ర బాబు, DALTO వారి ఆదేశానుసారం జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా "స్పర్శ" అవగాహన కార్యక్రమం AMG లెప్రసీ కోలనీ, అడవివరం, సింహాచలం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో కుష్టు వ్యాధి గ్రస్తులకు డిప్యూటీ పారా మెడికల్ అధికారులు కె.ప్రసాద రావు, పి.రామకృష్ణల అధ్వర్యంలో 53 మంది రోగ గ్రస్తులకు బియ్యం, పప్పు, పండ్లు మరియు సెల్ఫ్ కేర్ కిట్స్, మందులు పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వ్యాదిగ్రస్తులు తీసుకోవాల్సిన ఆరోగ్య సూత్రాలను మందులు వాడుట గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కె.ప్రసాద రావు, DPMO, పి.రామకృష్ణ, DPMO, జాతర ద్వారా ఆర్థిక సహాయాన్ని సమకూర్చి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన భరత్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి నియోజకవర్గం సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ బుధవారం జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతో పాటు కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు మలసాల కిషోర్, అనకాపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవెల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వైభవంగా రాజశ్యామల దశమహోవిద్య సహిత చండీ యాగం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పంజాబ్ హోటల్ జంక్షన్ శివాలయం ఎదురుగా శ్రీ రాజ మాతంగీశ్వరీ దేవి చతుర్దశి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా శ్రీ రాజశ్యామల దశమహావిద్య సహిత చండీయాగం బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు.

శ్రీ శ్యామలానందనాథ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ యాగంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్యామలానందనాథ స్వామి పర్యవేక్షణలో రాజశ్యామల దశమహావిద్య సహిత చండీయాగం జరిగింది. వసంత పంచమి సందర్భంగా ఉదయం ఉచితంగానే బాలికలకు అక్షరాభ్యాసాలు, పుస్తక పూజ జరిపించారు. వీటితో పాటు రాజమాతంగి సహిత భగలాముఖి. వారాహి హోమంలో వేదిక పూజ, హారతి, ప్రసాద వితరణ, సాయంత్రం గోపూజ, అమ్మవారి ఊరేగింపు,అభిషేకం, విశేష హారతి,నివేదిన,వేద దర్బారు సేవ, వేద ఆశీర్వచనములు పూర్తి చేశారు. ఆయా పూజల్లో సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీను బాబుతో పాటు తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు భక్తులు పాల్గొన్నారు. ఆయా పూజాది కార్యక్రమాలు సోమవారంతో ముగుస్థాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవార్ల అలంకరణలు విశేషంగా ఆకట్టుకున్నాయి. రామయ్య, ప్రసాద్, వెంకటేశ్వర్లు సేవల్లో పాల్గొన్నారు.

ఘనంగా దాడి రత్నాకర్ దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు, డైట్ కాలేజీ చైర్మన్ దాడి రత్నాకర్ పెళ్లిరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. బుధవారం వివాహ వార్షికోత్సవం సందర్భంగా గవర పాలెంలోని వారి నివాసం వద్ద కేక్ కట్ చేసి దాడి రత్నాకర్ అచ్యుత దంపతులకు స్నేహితులు, అభిమానులు, తెదేపా కార్యకర్తలు, బంధుమిత్రులు గజమాలతో సత్కరించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో మళ్ళ రాజా మాజీ కోటిపల్లి జేజి బాబు, సిలపర సెట్టీ బాబి, యల్లపు శ్రీనివాస్, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రెబాక మదు బాబు, మోళ్లి రమణ బాబు, కర్రీ చిన్న అప్పల నాయుడు, కర్రీ అప్పాజీ, వేగి దొర బాబు, దొడ్డి రమణ, విల్లూరి రాజ శేఖర్, బుద్ధ శివ నాయుడు, గుడ్ షెఫర్డ్ స్కూల్ కరస్పాండెంట్ పాల్ ధర్మదాస్, విద్యాధరి పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ శివరామకృష్ణ, అడ్వకేట్ ఆరేపల్లి శ్రీనివాసరెడ్డి, కొలిబిల్లి పరి, ఆళ్ళ పవన్ కుమార్, కోటిపల్లి శ్రీను, గొంతిన లోవ అప్పారావు, వేగి పవన్ కుమార్, నంధవరపు కుమార్, మళ్ల హర్ష వర్ధన్, రేబాక ఇంద్ర కుమార్, ఆడారి రవి, కొయిలాడ నాగు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఓటర్ల సవరణ కోసం ఈ వారంలో 5051 దరఖాస్తులు

విజయనగరం: ఎన్నికల ప్రకటన వెలువడే వరకూ ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులకు అవకాశం ఉందని సంయుక్త కలెక్టర్ కె.కార్తీక్ తెలిపోయారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో తన ఛాంబర్‌లో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ, మార్పులు, చేర్పులు, తొలగింపుల పట్ల ఆయా పార్టీల అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. గత బుధవారం నుండి ఈ బుధవారం వరకు సవరణ కోసం జిల్లా వ్యాప్తంగా 5051 ధరఖాస్తులు వచ్చాయని, వాటిని త్వరగా పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే తమకు అందిన ఫిర్యాదులపైనా చర్యలు తీసుకొని, వాటి వివరాలను తెలియజేస్తామని అన్నారు. ఈవిఎంల పై అవగాహన కలగడానికి, అపోహలు తొలగించడానికి అన్ని పార్టీల ప్రతినిధులకు ఈవిఎం బ్రోచర్లను అందజేశారు.

ఈ సమావేశంలో డి ఆర్ ఓ అనిత, గజపతినగరం నియోజకవర్గాల ఇఆర్ఓ ప్రమీల గాంధీ, ఎన్నికల సూపరింటెండెంట్ ప్రభాకర్, వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులు శ్రీనివాస్‌రెడ్డి, దయానంద్, రమేష్, డిటిలు, సిబ్బంది పాల్గొన్నారు.

స్కోడా ఆటో ఇండియా ప్రత్యేక సంఖ్యలలో స్లావియా స్టైల్ ఎడిషన్‌ను విడుదల చేసింది

ముంబై, (విశాఖ సమాచారమ్): రెండేళ్లలో లక్ష అమ్మకాలను సాధించిన తర్వాత, స్కోడా ఆటో ఇండియా తన అత్యధికంగా అమ్ముడైన, ఫైవ్-స్టార్ సేఫ్, క్రాష్-టెస్టెడ్ సెడాన్ యొక్క స్లావియా స్టైల్ ఎడిషన్‌ను పరిచయం చేసింది.

ఉత్పత్తి గురించి మాట్లాడుతూ, స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పీటర్ జనేబా ఇలా అన్నారు: "స్లావియా స్టైల్ ఎడిషన్ మా వివేకం గల కస్టమర్‌లను వినడానికి మరియు మా కస్టమర్‌ల కోసం చాలా ప్రత్యేకమైన, ఇంకా అధిక విలువ కలిగిన ఉత్పత్తిని అందించడానికి మరో ఉదాహరణ. ఇది చాలా పరిమిత సంఖ్యలో వస్తుంది, చాలా దృష్టి కేంద్రీకరించబడిన మా కస్టమర్ల కోసం, కానీ భారతదేశం అంతటా మా 200-ప్లస్ సేల్స్ టచ్‌పాయింట్‌లలో అందుబాటులో ఉంటుంది.

పనిముట్టు

స్టైల్ ఎడిషన్ స్లావియా యొక్క టాప్-ఆఫ్-ది-లైన్ స్టైల్ వేరియంట్ పైన స్లాట్ చేయబడింది. ఇది డ్యూయల్ డాష్ కెమెరా వంటి ఫీచర్లతో ప్రామాణికంగా వస్తుంది. ఇది బ్లాక్-అవుట్ బి-పిల్లర్‌లపై 'ఎడిషన్' బ్యాడ్జ్‌ను, బ్లాక్ మిర్రర్ కవర్‌లు మరియు బ్లాక్ రూఫ్ ఫాయిల్‌ను హోస్ట్ చేస్తుంది. లోపల, కస్టమర్‌లు 'స్లావియా' బ్రాండ్ స్కఫ్ ప్లేట్‌తో స్టీరింగ్‌తో 'ఎడిషన్' బ్యాడ్జ్‌ను కలిగి ఉంటారు. కారు నుండి బయటికి అడుగు పెడితే బ్రాండ్ లోగో ప్రొజెక్షన్‌తో కూడిన పుడిల్ లాంప్ కనిపిస్తుంది.

ప్రత్యేకత

స్కోడా ఆటో ఇండియా స్లావియా యొక్క స్టైల్ ఎడిషన్ యొక్క 500 యూనిట్లను విడుదల చేస్తుంది. మొత్తం 500 7-స్పీడ్ DSG ఆటోమేటిక్ గేర్‌బాక్స్‌తో జతచేయబడిన 1.5 TSI ఇంజిన్‌తో ప్రత్యేకంగా వస్తాయి. ఈ 500 కార్లలో ప్రతి ఒక్కటి కూడా క్యాండీ వైట్ లేదా బ్రిలియంట్ సిల్వర్ లేదా టోర్నాడో రెడ్ పెయింట్ ఆప్షన్‌లతో మాత్రమే అలంకరించబడుతుంది. ఈ షేడ్స్ ఈ స్లావియా యొక్క రూఫ్ మరియు ORVMలపై ఉన్న ప్రత్యేకమైన బ్లాక్ ఎలిమెంట్‌లకు విరుద్ధంగా ప్రత్యేకంగా ఎంపిక చేయబడ్డాయి. ఈ ఎడిషన్, దాని ప్రత్యేకత మరియు అదనపు ఫీచర్లు స్లావియా సెడాన్ యొక్క సమానమైన స్టైల్ వేరియంట్ కంటే సహేతుకమైన ప్రీమియం రూ.30,000.

భద్రత

స్లావియా స్టైల్ ఎడిషన్ గ్లోబల్ NCAP యొక్క కొత్త, కఠినమైన టెస్ట్ ప్రోటోకాల్‌ల క్రింద ఆరు ఎయిర్ బ్యాగ్‌లు మరియు పెద్దలు మరియు పిల్లల భద్రత కోసం పూర్తి 5-స్టార్ రేటింగ్‌తో స్లావియా కమింగ్ స్టాండర్డ్ యొక్క భద్రతా వారసత్వాన్ని అందిస్తుంది. ఇది పెద్దలు మరియు పిల్లల నివాసితుల కోసం పూర్తిగా క్రాష్-టెస్ట్ చేయబడిన 5-స్టార్-రేటెడ్ కార్ల యొక్క కంపెనీ ఫ్లీట్‌ను మరింత పొడిగిస్తుంది.

మేడ్-ఫర్ ఇండియా. ప్రపంచానికి సిద్ధంగా ఉంది.

శ్రీ దామోదరం సంజీవయ్యకు నివాళులు అర్పించిన ఎస్పీ మురళీకృష్ణ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): శ్రీ దామోదరం సంజీవయ్య ఆంధ్రప్రదేశ్‌కి రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి, తొలి దళిత ముఖ్యమంత్రి. సంయుక్త మద్రాసు రాష్ట్రములో, ఆంధ్రరాష్ట్రంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో, కేంద్ర ప్రభుత్వములో అనేకసార్లు మంత్రి పదవిని నిర్వహించారు. 38 సంవత్సరాల పిన్న వయసులో ముఖ్యమంత్రి అయిన ఘనత ఈయనకే దక్కింది. భూమి లేని నిరుపేదలకు 6 లక్షల ఎకరాలను పంచి పెట్టిన ఘనత వహించారని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయభాస్కర్, అదనపు ఎస్పీ (క్రైమ్స్) పి.సత్యనారాయణరావు, డిటిసి డిఎస్పీ డి.రామ వర్మ, ఏ.ఓ బి.శారద, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, అప్పల నాయుడు, ఎస్సైలు ప్రసాద్, వెంకన్న, రామారావు, నాగ కార్తీక్, సావిత్రి, దివ్య, కార్యాలయ సిబ్బంది పాల్గొని నివాళులు అర్పించారు.

రీసెర్చ్ స్కాలర్స్ హాస్టల్ మెస్‌ని పరిశీలించిన రిజిస్ట్రార్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం రీసెర్చ్‌స్కాలర్స్ మెస్‌ని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ బుధవారం సందర్శించారు. మద్యాహ్న భోజన సమయంలో ఆకస్మికంగా మెస్‌ని తనిఖీ చేసి పరిశోధకులతో మాట్లాడారు. భోజన నాణ్యత ప్రత్యక్షంగా వారిని అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ సిబ్బందితో మాట్లాడారు. హాస్టల్ పరిసరాలు, కిచెన్‌లను ప్రత్యక్షంగా పరిశీలించారు. హాస్టల్ మెస్‌లలో సిబ్బంది క్రమశిక్షణతో పని చేయాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన, రుచికరమైన ఆహారాన్ని అందించాలన్నారు. హాస్టల్ వార్డెన్లు, చీఫ్ వార్డెన్లు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ విద్యార్థులకు భోజన సదుపాయాలను పర్యవేక్షించాలని సూచించారు. రిజిస్ట్రార్ వెంట చీఫ్ వార్డెన్ ఆచార్య బి.మునిస్వామి, ఆచార్య జి.వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

తగరపువలస రవీంద్ర స్కూల్, ఇన్క్రెడిబుల్ ప్లే స్కూల్‌లో అక్షరాభ్యాస మహోత్సవం

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): వసంత పంచమి సందర్భంగా సాయి రవీంద్ర స్కూల్, ఇన్క్రెడిబుల్ ప్లే స్కూల్‌లో అక్షరాభ్యాస కార్యక్రమం మరియు విద్యార్థులచే సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకి పలకలు, బుక్స్, గిఫ్ట్స్‌ను కరెస్పాండంట్ భోగేల క్రిష్ణ, ప్రిన్సిపాల్ వాండ్రసి సతీష్ అందించారు. ఈ కార్యక్రమంలో టీచర్స్, పేరెంట్స్ పాల్గొన్నారు.

హైదరాబాద్ రాజధాని అనడంలో కుట్ర కోణం దాగి ఉందా?

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నాలుగో రాజధానిగా హైదరాబాద్ అనడం వెనుక కుట్ర కోణం దాగి ఉందని మాజీ మంత్రి దాడి వీరభద్రరావు అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర రీజియన్ ఇన్‌చార్జ్ వై.వి.సుబ్బారెడ్డి వ్యాఖ్యలపై వీరభద్ర రావు స్పందించారు. బుధవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా ప్రజల్ని రెచ్చ కొట్టే విధంగా చేసిన వ్యాఖ్యలుగా సుబ్బారెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయని ఆయన అన్నారు.

హైకోర్టులో అమరావతి రాజధాని అని ఈ ప్రభుత్వం కౌంటర్ ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. మ్యాప్‌లో అమరావతి రాజధాని అని ధృవీకరించారు. అయినప్పటికీ ఇటువంటి వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. వైసీపీ ప్రభుత్వం విశాఖలో మధ్య తరగతి బ్రతుకుల్ని అతలాకుతలం చేశారు. స్వంత ఇల్లు కొనుక్కోలేని పరిస్థితిలో ఉన్నారని వాపోయారు. ముఖ్యమంత్రి ఆడుదాం ఆంధ్ర అంటున్నారని ఇక భవిష్యత్తులో ఆట సాగదని వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఓటమి ఖాయమని అన్నారు. ప్రభుత్వానికి జగన్ ప్రోప్రయటర్ గా భావిస్తున్నారు. మిగతా అందర్నీ బానిసలుగా చూస్తున్నారు. వైస్సార్ మీద నమ్మకంతో ఎవరికి ఇవ్వని మెజార్టీ ప్రజలు ఇచ్చారు. జగన్ అంత నియంత ఎవరూ లేరని దాడి అన్నారు విశాఖలో కొండల్ని నమిలి మ్రింగేశారు. రాష్ట్రంలో ఇసుక దోచేశారు, ఆఖరికి సముద్ర సాండ్‌ని కొట్టేసే స్కెచ్ వేశారు. జగన్‌కు డబ్బు యావ పెరిగిపోయింది. హ్యూమన్ టచ్ లేని వ్యక్తి జగన్ అని అన్నారు. నా జీవితంలో నేను చేసిన ఏకైక తప్పు వైసీపీలో చేరడమే.అవినీతి పాలన వుండదంటే పార్టీలో చేరాను. ప్రజలు నరకం చూస్తున్నారని జగన్ కే స్వయంగా చెప్పాను. ఏంటన్నా అని ఇన్‌చార్జ్ సుబ్బారెడ్డిని అడిగారు. ఇంకోసారి జగన్ వస్తే రాష్ట్రంలో ఉన్నోళ్లు ప్రక్క రాష్ట్రానికి వలస వెళ్లే పరిస్థితి ఏర్పడుతుందని దాడి అన్నారు.

నాటు సారా బట్టీలపై దాడులు

1000 లీటర్ల బెల్లం పులుపు ధ్వంసం

రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలంలో గుడ్డిప పంచాయతీ గధబ పాలెం గ్రామ శివారు ప్రాంతంలో రావి కమతం సబ్ ఇన్స్పెక్టర్ ధనుంజయ నాయుడుకు అంది న ఖచ్చితమైన సమాచారం మేరకు దాడులు నిర్వహించగా నాటు సారా తయారీకి అత్యంత అవసరం అయ్యే సుమారు 1000 లీటర్లు బెల్లం పులుపును ధ్వంసం చేశామన్నారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ నాటు సారా తయారు చేసినా, అమ్మినా, రవాణా చేసినా కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ దాడుల్లో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఏయూలో రూ.5 కోట్లతో ఆహార పరీక్ష, ప్రమాణీకరణ ప్రయోగశాల ఏర్పాటు

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): ఆంధ్రా యూనివర్సిటీ కెమిస్ట్రీ విభాగంలో రూ.5 కోట్లతో ఏర్పాటు చేసిన ఆహార పరీక్ష, ప్రమాణీకరణ ప్రయోగశాలను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, శాసన మండలి సభ్యులు వరుదు కళ్యాణి, జిల్లా కలెక్టర్ డా॥ ఎ. మల్లిఖార్జున బుధవారం ప్రారంభించారు.

విశాఖపట్నంలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సులో జరిగిన ఒప్పందాల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా రెండు వ్యవసాయ ఉత్పత్తి కేంద్రాల ప్రారంభోత్సవంతో పాటు వివిధ పరిశ్రమలకు శంకుస్థాపన కార్యక్రమం బుధవారం ఉదయం జరిగింది.

ఈ కార్యక్రమానికి తాడేపల్లి నుంచి రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, నెల్లూరు నుంచి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి వర్చువల్ గా హాజరై ప్రారంభించారు.

జిల్లాలో ఎ.పి.ఎఫ్.పి.ఎస్. (ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ) నిధులు రూ.5 కోట్లతో ఆరు వేల అడుగుల విస్తీర్ణంలో ఏయూ కెమిస్ట్రీ విభాగంలో ఏర్పాటు చేసిన ఫుడ్ ప్రాసెసింగ్ అండ్ స్టాండర్డైజేషన్ లేబొరేటరీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ముఖ్య అతిథిగా హాజరై శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ప్రయోగశాలను శాసన మండలి సభ్యులు వరుదు కళ్యాణి, జిల్లా కలెక్టర్ డా॥ ఎ. మల్లిఖార్జునతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు.

ఆహార నాణ్యత పరీక్ష సౌకర్యాన్ని అందించే అత్యాధునిక ప్రయోగశాల ఇదని ఏయూ వీసీ ప్రొ. పీబీజీ ప్రసాద్ రెడ్డి మంత్రులకు వివరించారు. విద్యా, వాణిజ్య ప్రయోజనాల కోసం ఈ ప్రయోగశాల ఉపయోగించబడుతుందని తెలిపారు. కల్తీ నరుకులతో ప్రజల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఈ ప్రయోగశాల ద్వారా నరుకుల నాణ్యత ప్రమాణాలను తెలుసుకోవచ్చని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్ట్ కు ఏ.పి.ఎఫ్.పి.ఎస్ రూ.5 కోట్లు, జిల్లా కలెక్టర్ రూ.2 కోట్ల సిఎస్ఆర్ నిధులను మంజూరు చేస్తున్నట్లు మంత్రులకు వివరించారు.

ఈ కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ప్రొ. ఎం. జేమ్స్ స్టీఫెన్, సైన్స్, టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. కె. శ్రీనివాసరావు, ఫార్మసీ కాలేజ్ ప్రిన్సిపాల్ వై. రాజేంద్రప్రసాద్, అర్ అండ్ డి డీన్ ప్రొ. కె. బాబయ్య, వివిధ విభాగాల ప్రొఫెసర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 16న బంద్ జయప్రదం చేయండి

నక్కపల్లి, (విశాఖ సమాచారం): ఢిల్లీలో రైతు ఉద్యమం పై కేంద్ర ప్రభుత్వం భాష్ప వాయు ప్రయోగాన్ని, లాఠీ చార్జీని ఖండించింది.

రైతులపై అమానుష దాడిని ఖండన

పాయకరావుపేట నియోజకవర్గం ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా కమిటీ పంజాబ్, హర్యానా, ఉత్తర ప్రదేశ్ తదితర రాష్ట్రాలకు సంబంధించిన రైతాంగం పండించిన పంటలకు మద్దతు ధరలు చట్టం చేసి అమలు చేయాలని, రుణ మాఫీ, పంటల బీమా వంటి విధానాలు అమలుచేసి రైతాంగాన్ని కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని, 2020 విద్యుత్ సవర చట్టం కొరుతూ ఢిల్లీ నగరంలో నిరసన తెలిపేందుకు ఢిల్లీకి చేరుకున్న రైతులపై కేంద్ర ప్రభుత్వం ప్రయోగించిన నిర్బంధాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది రైతు సంఘాలు ఇచ్చిన ఏలుపు మేరకు శాంతియుతంగా నిరసన తెలిపేందుకు ఢిల్లీకి వస్తున్న రైతులను అడ్డుకునేందుకు రోడ్ల పైన ఇనుప మేకులు ఏర్పాటు చేయటం, రోడ్లకు కందకాలు తవ్వటం, రోడ్లకు అడ్డంగా సిమెంట్ దిమ్మలు పెట్టి రైతులను అడ్డుకునే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేసింది. కేంద్ర ప్రభుత్వం యొక్క ఈ ప్రయత్నాలను అడిగమించి ఢిల్లీ చేరుకున్న రైతాంగం పై లాఠీలతో విరుచుకుపడటం, భాష్ప వాయువు ప్రయోగించడం వంటి నిర్బంధ చర్యలకు దిగడం కేంద్ర ప్రభుత్వం యొక్క రైతు వ్యతిరేక స్వభావాన్ని వెల్లడి చేస్తున్నది. రైతులపై నిర్బంధం ప్రయోగించడం మాని రైతు ప్రతినిధులతో చర్చలు జరిపి రైతుల న్యాయమైన కోర్కెలను పరిష్కరించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నది. రైతులపై నిర్బంధం ప్రయోగించినందుకు కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి క్షమాపణలు చెప్పాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది ఫిబ్రవరి 16వ తేదీన ఎస్ కే యం, కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన గ్రామీణ భారత్ బంద్, పరిశ్రామిక సమ్మెను జయప్రదం చేయమని ఆంధ్ర రాష్ట్ర రైతాంగానికి కార్మిక వర్గానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది. ఈరోజు నక్కపల్లి మండలం బుచ్చిరాజుపేటలో జరిగిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు, నాయకులు ఎం.రాజేష, వై.సత్తిబాబు వై.బాబూ రావు, కె.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దామోదరం సంజీవయ్యకు ఘన నివాళి

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్యకు ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా నివాళి అర్పించారు. విశాఖపట్టణం జడ్పీ సమావేశ మందిరంలో బుధవారం సంజీవయ్య 103వ జయంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సంజీవయ్య చిత్రపటానికి జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, జడ్పీ సీఈవో ఎం. పోలి నాయుడు, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రామారావు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సంజీవయ్య ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా ఇటు రాష్ట్రానికి, అటు దేశానికి అందించిన సేవలను కొనియాడారు. ఆయన జీవిత చరిత్రను, విశేషాల గురించి వివరించారు. పేద కుటుంబంలో జన్మించిన సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండో ముఖ్యమంత్రిగా, తొలి దళిత ముఖ్యమంత్రిగా అతి చిన్న వయసులోనే అమూల్యమైన సేవలందించారన్నారు. నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన దామోదరం సంజీవయ్య, నిరాడంబరతకు మారు పేరుగా నిజాయితీకి నిలువుటద్దంగా నిలిచి, అందరికీ ఆదర్శప్రాయుల య్యారని, ఆయన బాటలో అందరూ పయనించి భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలని జడ్పీ ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర పేర్కొన్నారు.

జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామారావు, జడ్పీ సీఈవో, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగులూ ప్రభుత్వంలో భాగస్వాములే

విజయనగరం: ఉద్యోగులు కూడా ప్రభుత్వంలో భాగస్వాములేనని జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు. వారి సమస్యల పరిష్కారం పట్ల ఎల్లప్పుడూ సానుకూలంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. జిల్లా పరిషత్ ప్రాంగణంలో జిల్లా పరిషత్ నిధులు సుమారు రూ.9 లక్షలతో ఆధునికరించిన ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘ భవనాన్ని ఛైర్పర్సన్ మజ్జి శ్రీనివాసరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విజయ వంతంగా పూర్తి చేయడానికి, ఉద్యోగుల సంపూర్ణ సహకారమే కారణమని అన్నారు. ఉద్యోగుల సహకారం లేనిదే ఏ కార్యక్రమం కూడా ముందుకు వెళ్లదని ఆయన స్పష్టం చేశారు. ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని, వారి కష్టసుఖాల పట్ల వెన్నంటి నిలుస్తున్నామని చెప్పారు. మినిస్టీరియల్ భవనాన్ని అన్నివసతులతో అందంగా తీర్చిదిద్దారని అభినందించారు. భవన నిర్వహణలో ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ కె.రాజ కుమార్, పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు చింతాడ మురళి, కార్యదర్శి వంగపండు రాంబాబు, అసోసియేట్ ప్రెసిడెంట్ కెవి శ్రీనివాస రావు, కార్యవర్గ సభ్యులు, జిల్లా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

బలమైన చైనాను చిత్తు చేసిన భారత మహిళలు

న్యూఢిల్లీ: మలేషియాలోని సెలంగోర్‌లో బుధవారం జరిగిన బ్యాడ్మింటన్ ఆసియా టీమ్ ఛాంపియన్‌షిప్‌లో బుధవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్‌లో హాంకాంగ్‌పై మెరుగ్గా బరిలోకి దిగిన భారత మహిళల జట్టు చైనీయులను చిత్తు చేసింది.

రెండుసార్లు ఒలింపిక్ పతక విజేతలు పివి సింధు నేతృత్వంలోని మహిళలు టీమ్ ఈవెంట్‌లో తొలిసారిగా చైనాను ఓడించారు, 17 ఏళ్ల అన్మోల్ ఖర్బ్ స్ఫూర్తిదాయకమైన ప్రదర్శనతో భారత్‌కు అనుకూలంగా 3-2 స్కోరును సాధించేలా చేశారు. గ్రూప్ W ఘర్షణ.

తరువాత, పురుషులు 4-1తో హాంకాంగ్‌ను ఓడించి గ్రూప్ A నుండి మొదటి-రెండు స్థానాల్లో నిలిచేందుకు హామీ ఇచ్చారు.

అయితే ఆ రోజు మాట్లాడే అంశం ఖచ్చితంగా చైనాను కలతపెట్టిన మహిళా జట్టు. సింధు, సుదీర్ఘ గాయం నుండి బయటికి రావడంతో, హాన్ యూతో జరిగిన ఓపెనింగ్ గేమ్‌లో సునాయాసంగా గెలిచి, తర్వాతి 11 గెలిచి 10-13 లోటుతో తన ఫామ్‌ను తిరిగి పొందడమే కాకుండా తన ఆత్మవిశ్వాసాన్ని కూడా చూపించింది. 13 పాయింట్లతో భారత్‌కు అధిక్యం లభించింది.

డబుల్స్‌లో తసీషా క్రాస్టో, అశ్విని పొన్నప్ప, సింగిల్స్ ప్లేయర్ అష్మిత చలిహా జోడీ ధీటైన పోరాటం చేసినా, భారత్ 1-2తో వెనుకబడడాన్ని వారు నివారించలేకపోయారు.

అయితే, ఆల్ ఇంగ్లండ్ సెమీ-ఫైనలిస్టులు ట్రీసా జాలీ మరియు గాయత్రి గోపీచంద్ తర్వాత ప్రపంచ నం. 22 కలయిక లియు జింగ్ మరియు లువో జు మిన్ 10-21, 21-18, 21-17తో ఒక గంట తొమ్మిది నిమిషాలలో గెలిచి సమానత్వాన్ని పునరుద్ధరించారు.

తొలిసారిగా పాటీలో ఆడుతున్న జాతీయ ఛాంపియన్ అన్మోల్ పైనే అందరి దృష్టి పడింది. గట్టి పోటీలో కూడిన ఓపెనింగ్ గేమ్‌లో, 17 ఏళ్ల ఆమె తన రెండవ గేమ్ పాయింట్‌ను మార్చడానికి మరియు మొదటి రక్షాన్ని తీసుకోవడానికి పు లుయో యు నుండి ఒత్తిడిలో తన నరాలను ఉంచుకుంది.

రెండో గేమ్‌లో ఓడిపోయి, మూడో మ్యాచ్‌లో 1-5తో వెనుకబడి నందున టీనేజర్‌పై ఒత్తిడి పెరిగినట్లు కనిపిస్తోంది. అయినప్పటికీ, ఆమె షటిల్‌ను ఆటలో ఉంచే తన గేమ్ ప్లాన్‌కు కట్టుబడి, 22-20, 14-21, 21-18తో మూడు వరుస పాయింట్లతో రబ్బర్‌లో మ్యాచ్‌ను ముగించింది.

గ్రూప్ డబ్బ్యూలో కేవలం రెండు జట్లతో భారత్ టాప్ టీమ్‌గా క్వార్టర్స్‌కు అర్హత సాధిస్తుంది.

జట్టు విజయంపై బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జనరల్ సెక్రటరీ సంజయ్ మిశ్రా స్పందిస్తూ చైనాను ఓడించిన జట్టును చూడటం ఒక ప్రత్యేక అనుభూతిని కలిగిస్తోంది. మరీ ముఖ్యంగా, జట్టును ఎంపిక చేసేటప్పుడు మేము యువకులపై విశ్వాసం చూపించాము మరియు వారు వస్తువులను పంపిణీ చేసినందుకు నేను సంతోషిస్తున్నాను.

పురుషుల టీమ్ ఈవెంట్‌లో, ప్రారంభ పురుషుల సింగిల్స్ మ్యాచ్‌లో హెచ్ఎస్ ప్రణయ్ ఓటమిని వెనక్కి నెట్టి భారత జట్టు హాంకాంగ్‌ను చాలా సులభంగా ఓడించింది. గురువారం జరిగే గ్రూప్ విజేతలను నిర్ణయించేందుకు చైనాతో తలపడనుంది.

ఫలితాలు:

మహిళలు: భారత్ బిట్ చైనా 3-2 (పివి సింధు బిట్ హన్ యు 21-17, 21-15బి అశ్విని పొన్నప్ప/తసీషా క్రాస్టో 19-21, 16-21లో లియు సుంగ్ షు/టాన్ నింగ్ చేతిలో ఓడిబి అష్మిత చలిహా వాంగ్ జి యి చేతిలో ఓడిపోయింది. 13-21, 15-21బి ట్రీసా జాలీ/గాయత్రి గోపీచంద్ బిట్ లి యి జింగ్/లువో జు మిన్ 10-21, 21-18, 21-17బి అన్మోల్ ఖర్బ్ బిట్ వు లూయో యు 22-20, 14-21, 21-18)

పురుషులు: భారత్ బిట్ హాంకాంగ్ 4-1 (హెచ్ఎస్ ప్రణయ్ 18-21, 14-21తో ఎస్ కా లాంగ్ అంగస్ చేతిలో ఓడిబి సాత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి/చిరాగ్ శెట్టి బిట్ లియు చున్‌వై/యుంగ్ ఫింగ్ చోయ్ 21-16, 21-11బి లక్ష్య సేన్ బిట్ చాన్ యిన్ చక్ 21-14, 21-9బి MR అర్జున్/ధ్రువ్ కపిల bt చౌ హాన్ లాంగ్/హంగ్ కుయా చున్ 21-12, 21-7బి కిదాంబి శ్రీకాంత్ bt జాసన్ గుణవన్ 21-14, 21-18).

మోహన వెంకట రెస్ట్ హోమ్స్ (రి)

ప్రశాంతినగర్, తిరుపతి: ఫోన్ : 9393932718

మీరు ప్రతీఏటా తిరుపతి-తిరుమల పుణ్యక్షేత్రంలోని శ్రీవేంకటేశ్వర, పద్మావతి అమ్మవార్ల దర్శనం ఇష్టంగా చేసుకుంటూ ఉంటారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల కారణంగా ఇప్పుడు తిరుపతిలో గాని, తిరుమలలో గాని వసతి చాలా కష్టమవుతోంది.

ఇలాంటి సమస్యకు పరిష్కారంగా తిరుపతిలో (బస్‌స్టాండ్ రైల్వేస్టేషన్‌లకు కేవలం 8.5 కి.మి. దూరంలో) ప్రకృతి వనరులతో 14 ఎకరాల స్థలంలో ప్రశాంతినగర్ నిర్మాణంలో ఉంది.

అనేక అధునాతన సౌకర్యాలతో సుమారు 500 స్టూడియో అపార్ట్‌మెంట్లు మీకు అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటికే 40 అపార్ట్‌మెంట్లతో ఒక బ్లాక్ సిద్ధంగా ఉంది. 24x7 రవాణాసౌకర్యం కూడా యాజమాన్యం కల్పించింది.

సంవత్సరానికి 5 రోజులు ఈ సుభప్రదమైన ఆవాసం పొందడానికి మీకు ఇప్పుడు చక్కని అవకాశం లభిస్తోంది. కేవలం ఒక లక్షరూపాయలు (+ 18శాతం జీఎస్టీ చెల్లించి) ఒక సింగిల్ బెడ్ అపార్ట్‌మెంట్‌ను మీరు ఒక సంవత్సరంలో 5 రోజులు చొప్పున 12 ఏళ్ల పాటు వినియోగించుకోవచ్చును.

లభించే సదుపాయాలు : అన్‌లైన్ ద్వారా బుకింగ్ సదుపాయం. 24x7 రవాణా సౌకర్యం. మీరు స్వయంగా కూడా వాహనాలు నడపవచ్చు. (2,4 వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు) 24x7 క్లినిక్, గదిలో ఫ్రిజ్, మంచం, పరుపు, ఏసీ, సోఫా, టేబుల్, ఎల్‌ఈడీ స్క్రా, గిన్నెలతో సహా కిచెన్.

పూర్తి శాఖాహార భోజన, ఫలహారశాల, అన్నిరకాల వస్తుసామాగ్రి దుకాణములు, వాకింగ్ ట్రాక్, ఈతకొలను, ఔషధ మొక్కలతో కూడిన వనసంపదల ఉద్యానవనం. అహ్లాదకరమైన ఆధ్యాత్మిక సంగీతభరిత వాతావరణం, ఉచిత వైఫై లభిస్తాయి.

24x7 రక్షణ, లాండ్రీ, ఇతర సేవలు లభిస్తాయి.

వివరములకు సంప్రదించండి.

9393949345, 8247526179

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676